

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 14 నవంబర్ 2025 | 16 పేజీలు




2లో

## పోలీస్ పీఆర్ఓ జశ్వంత్ రాజుకు ప్రశంసా పత్రం

## వరంగల్ బస్టాండ్‌లో బోటింగ్ ప్రారంభం







### రిబ్బన్ కట్ చేసి నిరసన తెలిపిన జిల్లా బీజేపీ నేతలు

### బోటింగ్ లో షికారు చేసిన అధ్యక్షులు గంట రవికుమార్

వరంగల్ సిటీ ప్రభాతవార్త : వరంగల్ బస్టాండ్ నిర్మాణ ప్రాంతంలో నీరు నిలవడంతో ఉచిత బోటింగ్ పర్యటనను జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో ప్రారంభించి వినూత్న నిరసన చేశారు. మాజీ సీఎం కెసిఆర్, తాజా సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక మంత్రి కొండా సురేఖకు ఉచిత బోటింగ్ సౌకర్యమని ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నిర్లక్ష్యంతో కాకతీయుల రాజధాని ఓరుగల్లులో బస్టాండ్ లేకపోవడం సిగ్గుచేటని అన్నారు.

9లో

### ఎయిర్ పోర్ట్ బాధిత రైతులకు

# కొత్త చిక్కులు

2లో

- పరిహారం కావాలంటే రూల్స్ పాటించాల్సిందే
- భూముల సర్వేలో లేని తప్పులు పైసలు ఇచ్చేటప్పుడు దర్శనం
- జిల్లా రెవెన్యూ కార్యాలయంలో రైతుల పడిగాపులు
- ఇదెక్కడి న్యాయం అంటున్న బాధిత కుటుంబాలు



వరంగల్ సిటి ప్రభాతవార్త

మామునూరు ఎయిర్ పోర్ట్ కోసం భూములు కోల్పోయిన రైతులకు ప్రభు త్వం కొత్త నిబంధనలు పెట్టడంతో భూములు కోల్పోయిన రైతులకు కొత్త చిక్కులు తెచ్చి పెట్టాయి. భూముల కోసం సర్వేలు చేసినప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేవని పైసలు అడుగుతే కొత్త రూల్స్ పాటించాలని రెవెన్యూ అధికారులు హుకుం జారి చేసారు. రికార్డుల్లో వస్తున్న పేర్లకు గుంటకు పది వేల నుండి లక్ష, రెండు లక్షల వరకు రైతులు నష్టపోతున్నట్లు సమాచారం.

### ప్రజా సంక్షేమం కోసమే

## ప్రజా ప్రభుత్వం : మంత్రి సీతక్క



2లో

అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపు... అభివృద్ధికి చేపట్టిన పనులను చూసి మీ ఆడబిడ్డగా ఆదరించండి

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త : ములుగు జిల్లా కేంద్రంలో గురువారం కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న ముస్లిం కమ్యూనిటీ హాల్, 50 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న సైన్స్, కంప్యూటర్ ల్యాబ్ లకు, 15 లక్షల రూపాయలతో నిర్మించనున్న తెలంగాణ గెజిటెడ్ భవనానికి, 10 లక్షల రూపాయలతో నిర్వహించనున్న నాన్ గెజిటెడ్ భవనానికి, గట్టమ్మ వద్ద మూడు కోట్ల 62 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న 33కేవీ తేదీ విద్యుత్ ఉపకేంద్రానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన చేయగా, 61 లక్షల రూపాయలు ఏర్పాటు చేసిన బండారిపల్లి జంక్షన్, సుందరీకరణ పనులకు, ఐలవ్‌యు ములుగు సింబల్‌ను ప్రారంభించారు.



2లో

### మహాత్మా గాంధీ హాస్పత్రిలో

# ముప్పై కోట్ల స్కాం..

- ప్రజల సొమ్మును కాజేసిన ఉద్యోగ సిబ్బంది కాంట్రాక్టర్లు
- ఆరోగ్య శ్రీ నిధుల్లో సుమారు ముప్పై కోట్ల నిధులు దిర్వినియోగం
- విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో బయట పడ్డ నిజాలు

వరంగల్ క్రైం ప్రభాతవార్త : గత కొన్ని నెలలుగా ఎజిఎం హాస్పిటల్‌లో ఆరోగ్య శ్రీ నిధులు దుర్వినియోగం అవుతున్నాయని సామజిక మధ్యమాలు, వార్త పత్రికలు చెప్తున్న కథనాలు నిజమయ్యాయి. అంత కల్పితమే అంటున్న అధికారులు సిబ్బంది కాంట్రాక్టర్ల నోర్లు మూసుకు పోయాయి.

### యూరియా పంపిణికి

## పోలీస్ పహారా లేదు



2లో

- రాష్ట్రంలో తొలిసారిగా బయ్యారం మండలంలో రైతులకు కార్డు ద్వారా ఎరువుల పంపిణీ..
- ఎరువుల కోసం సొసైటీల వద్ద చెప్పుల క్యూ లైనులు ఉండవు

# వార్త కథనాలపై కలెక్టర్ ఆరా...!

### ఇరిగేషన్ ,రెవెన్యూ అధికారుల వద్ద వివరాలు ఆరా తీసిన కలెక్టర్

2లో

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని గోరంట్లకుంట శిఖం కబ్జాపై 'వార్త' పత్రిక ప్రచురిస్తున్న కథనాలపై కలెక్టర్ రాహల్ శర్మ అధికారుల వద్ద తీసినట్లు సమాచారం. గోరంట్ల శిఖం అక్రమాలను తొలగిం చాలని కలెక్టర్ ఆదేశించిన రెవెన్యూ అధికారులు స్పందించక పోవడంపై ప్రధానం అధికారుల వద్ద కలెక్టర్ సమాచారం అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.

## ఎయిర్ పోర్ట్
# బాధిత రైతులకు కొత్త చిక్కులు

**పరిహారం కావాలంటే రూల్స్ పాటించాల్సిందే**

**భూముల సర్వేలో లేని తప్పులు పైసలు ఇచ్చేటప్పుడు దర్శనం**

**జిల్లా రెవెన్యూ కార్యాలయంలో రైతుల పడిగాపులు**

**ఇదేక్కడి న్యాయం అంటున్న భాదిత కుటుంబాలు**

**వరంగల్ సిటి ప్రభాతవార్త**

మామునూరు ఎయిర్ పోర్ట్ కోసం భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం కొత్త నిబంధనలు పెట్టడంతో భూములు కోల్పోయిన రైతులకు కొత్త చిక్కులు తెచ్చి పెట్టాయి. భూముల కోసం సర్వేలు చేసినప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేవని పైసలు అడుగుతే కొత్త రూల్స్ పాటించాలని రెవెన్యూ అధికారులు హుకుం జారి చేసారు. రికార్డుల్లో వస్తున్న పేర్లకు గుంటకు పది వేల నుండి లక్ష, రెండు లక్షల వరకు రైతులు నష్టపోతున్నట్లు సమాచారం. మామునూరు ఎయిర్ పోర్ట్ మామునూరులో భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ (తితి) ద్వారా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూసేకరణ కోసం స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. విమానాశ్రయం అభివృద్ధి కోసం మొత్తం 280.30 గుంటల భూమిని సేకరించడానికి అనుమతులు మంజూరు చేశారు. 2024నవంబర్ 17న జారీ చేసిన జీవో 43 ద్వారా భూసేకరణ కోసం 205 కోట్లు మంజూరు చేశారు. భూమి కోల్పోయిన వారికి పరిహారం చెల్లించడానికి 205 కోట్లతో పాటు అదనంగా 90 కోట్లు కావాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రభుత్వాన్ని కోరారు. దానితో ప్రభుత్వం అక్టోబర్ ఆరు తారీకున భూములు కోల్పోయిన రైతులు కోసం ప్రభుత్వం మొత్తం 295 కోట్లు మంజూరు చేసిన విషయం తెలిసిందే. భూముల సర్వేకు ఏ చిక్కులు లేవుమామునూరు ఎయిర్ పోర్ట్ అభివృద్ధి కోసం కావలసిన 280.30 ఎకరాల భూముల సేకరణ కోసం నక్కలపల్లి గాడి పెల్లి, గుంటూరు పల్లి గ్రామంలోని వ్యవసాయ భూముల పై దాదాపుగా సంవత్సరం కాలం పాటు సర్వేలు చేస్తూ 280.30 ఎకరాల భూముల కు హద్దులు ఏర్పాటు చేశారు. ఎయిర్ పోర్ట్ కింద భూములు కోల్పోతున్న రైతులతో దాదాపు 20 గ్రామ సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి ఎలాంటి చిక్కులు, రూల్స్ లేకుండా రైతులకు బలమైన హామీలు ఇచ్చారు. హామీలలో భాగంగా మొదటగా ఎకరం భూమికి 70 లక్షలు, ఆ తర్వాత 1కోటి రూపాయలు ఇస్తామంటూ కలెక్టర్, సంబంధిత అధికారులు చెప్పడంతో అలా అయితే రైతులు అన్ని విధాల నష్టపోతారని తమ గోడును వెళ్లబోసుకున్నారు. దానితో స్పందించిన కలెక్టర్, సంబంధిత అధికారులు ప్రభుత్వం తో చర్చలు జరిపి 1కోటి 20 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు. దీనితో భూముల సర్వేతో ఏ చిక్కులు లేవని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. కొత్త రూల్స్ తో చిక్కులుఎయిర్ పోర్ట్ కోసం భూములు ఇస్తున్న వారితో కబ్జాదారులు లేదా అనుభవం దారులకు సంబంధించిన పట్టాదారు లతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఉద్దేశంతో ప్రభుత్వ అధికారులు కొత్త నిబంధనలు పెట్టారు. మీ అకౌంట్లో డబ్బులు జమ కావాలంటే మేము పెట్టె నిబంధనలు తప్పకుండా పాటించాల్సిందేని కరాఖండిగా చెప్పేశారు. కబ్జాదారులు లేదా అనుభవదారులు ఎవరైతే ఉన్నారో ఆ భూములకు సంబంధించిన పట్టాదారులతో తప్పకుండా సంతకాలు సేకరించి సంబంధిత పత్రాలు జిల్లా రెవెన్యూ అధికారులకు అప్పజెప్పాలని తెలిపారు. దానితో రైతులు గత కొన్ని సంవత్సరాలు పైగానే భూములు సేద్యం చేసుకుని బతుకుతున్నామని, ఎలాంటి నిబంధనలు లేకుండా డబ్బులు ఇవ్వాలని చర్చలు జరిపారు. మూడు రోజులుగా నీరు, తిండి లేకుండా జిల్లా రెవెన్యూ కార్యాలయంలో పైసల కోసం రైతులు పడిగాపులు కాస్తున్నట్టు భాదిత రైతుల సంబందికులు అంటున్నారు. అయినా ససేమిరా అనడంతో రైతులు దాదాపు నక్కలపల్లిలో పదిమంది గాడిపల్లిలో 14 మంది గుంటకు 10 వెయిల నుండి 1లక్ష,2 లక్షల వరకు పట్టాదారులకు అప్పజెప్పి వారి ఆధార్ కార్డు జిరాక్స్ వారితో సంతకాలు సేకరించి జిల్లా రెవెన్యూ కార్యాలయంలో అప్ప చెప్పుతున్నారు. భూముల సర్వేలో ఏ రూల్స్ చెప్పలేదని పైసలు అడుగుతే చిక్కులు, నిబంధనలు పెట్టి ఆర్థికంగా నష్టపోయేలా చేస్తున్నారని రైతులు వారి కుటుంబాలు మొర పెట్టుకున్నట్టు సమాచారం.

## ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం : మంత్రి సీతక్క

**అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపు.**

**అభివృద్ధికి చేపట్టిన పనులను చూసి మీ ఆడబిడ్డగా ఆదరించండి**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త :** ములుగు జిల్లా కేంద్రంలో గురువారం కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న ముస్లిం కమ్యూనిటీ హాల్, 50 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న సైన్స్, కంప్యూటర్ ల్యాబ్ లకు, 15 లక్షల రూపాయలతో నిర్మించనున్న తెలంగాణ గెజిటెడ్ భవనానికి, 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న నాన్ గెజిటెడ్ భవనానికి, గట్టమ్మ వద్ద మూడు కోట్ల 62 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న 33కేవీ తేదీ విద్యుత్ ఉపకేంద్రానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన చేయగా, 61 లక్షల రూపాయలు ఏర్పాటు చేసిన బండారిపల్లి జంక్షన్, సుందరీకరణ పనులకు, ఐలవ్ యు ములుగు సింబల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ తాను చేస్తున్న అభివృద్ధి పనులను చూసి మీ ఆడబిడ్డగా ఆదరించాలని కోరారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ నిధుల కొరత కారణంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు చేయలేకపోయానని ఆవేదన వ్యక్తం చేస్తూ, నేడు మంత్రిగా ప్రజా ప్రభుత్వంలో కొనసాగుతూ పూర్తి స్థాయిలో నిధులు కేటాయించి వివిధ పనులను చేపట్టడం జరుగుతున్నదని వివరించారు. ఇప్పటికే జిల్లాలో 50 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, మరో 50 కోట్ల రూపాయలను మంజూరు చేయించి మిగిలిన రోడ్ల పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. అన్ని కులాల వారు వారి వారి దేవతలు నెలకొన్న ఆలయాలకు ప్రత్యేక నిధులను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ములుగు మండలం జంగాలపల్లి క్రాస్ రోడ్డు వద్ద రామప్ప శిల్పాలతో కూడిన సింబల్ ను ఏర్పాటు చేయడంతో పాటు శివుడి లింగం ఏర్పాటు చేయడం జరుతుందని, ఇవి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని, అదే తరహాలో ములుగులో ఐ లవ్ యు ములుగు పేరుతో సింబల్ చూడముచ్చటగా ఉందని కొనియాడారు. ఇలాంటి సింబల్ లను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందిన ములుగు జిల్లాలో అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ములుగు ప్రాంతానికి ఘట్టమ్మ గుట్ట తలమానికంగా ఉంటుందని మన ప్రాంతానికి వచ్చే శాసనసభ సభ్యులు పార్లమెంట్ సభ్యులు విశిష్ట అతిథులు భక్తులు ఉన్నత అధికారులు పర్యాటకులు మొదటగా గట్టమ్మ తల్లిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని అదే విధంగా ఈ ప్రాంతంలోనే నూతనంగా సమీకృత కలెక్టరేట్ నిర్మాణం, మెడికల్ కాలేజ్, జిల్లా కోర్టు సముదాయం, గిరిజన సెంట్రల్ యూనివర్సిటీ నిర్మాణాలు జరుగుతుండటంతో ఈ ప్రాంతం ఒక సింబాలిక్ గా మారిందని పేర్కొన్నారు. ములుగు జిల్లాలో ఒక హబ్ గా మార్చడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ చైర్మన్ రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనాలపై కలెక్టర్ ఆరా...!

**ఇరిగేషన్ ,రెవెన్యూ అధికారుల వద్ద వివరాలు ఆరా తీసిన కలెక్టర్**

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని గోరంట్లకుంట శిఖం కబ్జాపై 'వార్త' పత్రిక ప్రచురిస్తున్న కథనాలపై కలెక్టర్ రాహుల్ శర్మ అధికారుల వద్ద తీసినట్లు సమాచారం. గోరంట్ల శిఖం అక్రమాలను తొలగించాలని కలెక్టర్ ఆదేశించిన రెవెన్యూ అధికారులు స్పందించక పోవడంపై ప్రధానం అధికారుల వద్ద కలెక్టర్ సమాచారం అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల వద్ద శిఖం భూమి ఎంత కబ్జా అయ్యింది... అందులో ఏ నిర్మాణాలు చేపట్టారు.... గతంలో అక్రమాల తొలగింపుపై ఇచ్చిన ఆదేశాలపై కలెక్టర్ ఆరా తీసినట్లు తెలిసింది. కలెక్టర్ గత ఆదేశాలను అమలు చేసేందుకు రెవెన్యూ అధికారులు సమాయత్తం అవుతున్నట్లు సమాచారం. మరో వైపు గోరంట్లకుంటను చెర పట్టిన అధికారపార్టీ నేత తన అక్రమాలను కప్పి పుచ్చుకునేందుకు పార్టీ ప్రముఖుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నట్లు సమాచారం. మరి అధికారపార్టీ నేతలు... అక్రమార్కులకు అండగా ఉంటారో లేక చర్యలకు దిగుతారో చూడాలి మరి...

## మహాత్మా గాంధీ హాస్పత్రిలో ముప్పై కోట్ల స్కాం

**ప్రజల సొమ్మును కాజేసిన ఉద్యోగ సిబ్బంది కాంట్రాక్టర్లు**

**ఆరోగ్య శ్రీ నిధుల్లో సుమారు ముప్పై కోట్ల నిధులు దుర్వినియోగం**

**విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో బయట పడ్డ నిజాలు**

**వరంగల్ క్రైం ప్రభాతవార్త :** గత కొన్ని నెలలుగా ఎజిఎం హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ నిధులు దుర్వినియోగం అవుతున్నాయని సామాజిక మధ్యమాలు, వార్త పత్రికలు చెప్తున్న కథనాలు నిజమయ్యాయి. అంత కల్పితమే అంటున్న అధికారులు సిబ్బంది కాంట్రాక్టర్ల నోర్లు మూసుకు పోయాయి. వరుస కథనాలతో కదిలిన ప్రభుత్వం యంత్రంగం విజిలెన్స్ అధికారులు గురువారం ఎంజిఎం హాస్పత్రిలో సోదాలు నిర్వహించారు. ఆసుపత్రిలోని సూపరిం టెండెంట్ ఛాంబర్ లో రికార్డులను పరిశీలించిన అధికారులకు నమ్మలేని నిజాలు దర్శనం ఇచ్చాయి. 2021 2024 లలో సుమారు 30 కోట్ల కుంభకోణం జరిగినట్టు సమాచారం. విజిలెన్స్ డీఎస్పీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం 2021 నుంచి 2024 వరకు ఆరోగ్యశ్రీ ద్వారాచేసిన ఆపరేషన్ల, ఆసుపత్రికి వచ్చిన నిధుల వివరాలను రికార్డుఆధారంగా పరిశీలించారు. ఈ నాలుగేళ్లలో ఆసుపత్రి అభివృద్ధి కోసం, ఆపరేషన్ చేసిన వైద్యులకు ఫీజు చెల్లించడం కోసం ఉపయోగించాల్సి ఉండగా, అవసరమైన పనులకు కాకుండా అనవసరమైన పనులకు వెచ్చించారనే ఫిర్యాదులు ప్రభుత్వానికి అందడంతో ఈ తనిఖీలు చేపట్టారు. రికార్డులను పరిశీలించినసంబంధిత పత్రాలను అధికారులు తీసుకువెళ్లారు. ఎంజీఎం సూపరింటెండెంట్డాక్టర్ హరిచంద్రారెడ్డి ఈ విషయంపై స్పందిస్తూ, ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ కి సంబంధించిన నిధుల వ్యవహారంపై విజిలెన్స్ టీమ్ వచ్చిపరిశీలించి వెళ్లారని తెలిపారు. అయితే ఇది రొటీన్ గా జరిగే తనిఖీ లే అని ఆయన పేర్కొన్నారు.





## పోలీస్ పీఆర్ఓ
# జశ్వంత్ రాజుకు ప్రశంసా పత్రం

**డిజిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న**

**ములుగు పోలీస్ పిఆర్ఓ.. పోలీస్ ప్రజా సంబంధాల**

**పనిలో మరింత చురుకుగా పనిచేయాలని సూచన**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త :** గత మూడు రోజులుగా హైదరాబాద్ సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో నిర్వహించిన పీఆర్ఓ ల శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ములుగు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం పీఆర్ఓ జశ్వంత్ రాజుకు రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. తెలంగాణ పోలీస్ సురక్ష ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ పిఆర్ఓలకు హైదరాబాద్ సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలోమూడు రోజులుగా నిర్వహించిన శిక్షణ తరగతుల్లో పీఆర్ఓ జశ్వంత్ రాజు సఫలంగా పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ముగింపు రోజు ఆయనకు డీజీపీ శివధర్ రెడ్డి ఈ ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలను పోలీస్ ప్రజా సంబంధాల పనిలో మరింత చురుకుగా పనిచేసేలా కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో ఐజి రమేష్ రెడ్డి ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణికి
# పోలీస్ పహారా లేదు...

**రాష్ట్రంలో తొలిసారిగా బయ్యారం మండలంలో రైతులకు కార్డు ద్వారా ఎరువుల పంపిణీ..**

**ఎరువుల కోసం సొసైటీల వద్ద చెప్పుల క్యూ లైనులు ఉండవు**

**రైతులకు ఎరువుల కార్డుల పంపిణీలో వ్యవసాయ అధికారి రాజు ఆనందభాష్పాలు.**

**బయ్యారం,ప్రభాతవార్త :** మండలంలో ఖరీఫ్ పంట కాలంలో ఆర్ఓఎఫ్ ఆర్, పట్టా భూములు,అసైన్డ్ భూములున్న,పోడు సాగు రైతులు యూరియా కోసం ప్రమాదాలకు గురై రైతులు మరణించిన సందర్భాలు, క్యూ లైనులో నిలబడి, అనేక మంది రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన బయ్యారం మండల వ్యవసాయ అధికారి కే.రాజు ఎలాగైనా రైతులకు ఎరువుల ఇబ్బంది లేకుండా సమగ్ర ఎరువుల విత్తనాల పంపిణీ జరిగే విధంగా రాష్ట్రంలోని బయ్యారం మండలాన్ని ఒక రోల్ మోడల్గా రూపకల్పన చేయాలనే పట్టుదలతో స్వయంకృషితో రైతులకు ఎరువుల పంపిణి కోసం రైతు కార్డు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. మండలంలోని కొత్తపేట పంచాయతీ పరిధిలో రైతు సహకార సంఘం సబ్ సెంటరులో రైతులకు సమగ్ర ఎరువుల, విత్తనాల యాజమాన్య కార్డులను రైతులకు ఏఓ రాజు,ఏఈఓ నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువుల కార్డు పంపిణి ద్వారా సొసైటీల వద్ద రైతులు చెప్పుల క్యూ లైనులు,పోలీస్ పహారాలు, అధికారుల పైరవీలు,ఎరువులు పక్కదారి పట్టకుండా కట్టడి చేయవచ్చని తెలిపారు. అనుకున్న సమయంలో రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటయని తెలిపారు. అదేవిధంగా జిల్లా వ్యవసాయ అధికారులతో, జిల్లా కలెక్టర్ తో తన ఎరువుల పంపిణి కార్డు రూపకల్పన ఆలోచనలను వారితో పంచుకొని వివరించినట్లు తెలిపారు. తన రూపకల్పన చేసిన కార్డు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తే రైతులు క్యూలైన్లో నిలబడే అవసరం లేదని, అధికారులు ఆందోళన లేకుండా ప్రతి రైతు నిశ్చింతగా రైతు కార్డు ద్వారా తనకు కావలసిన విత్తనాలు నమోదు,ఎరువులు విడతల వారీగా నమోదు ప్రక్రియ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఏవో రాజు తన ఆనందభాష్పాలతో మండలంలో యూరియా కోసం రైతులు పడిన బాధలను, ఆవేదనలను రైతులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు తేజస్విని, ఫయాజు, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమం ప్రభుత్వం లక్ష్యం : ఎమ్మెల్యే డా.మురళీనాయక్

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నెల్లికుదురు,నవంబర్ 13, ప్రభాతవార్త

రైతు సంక్షేమమే కాంగ్రేస్ ప్రజాప్రభుత్వ లక్ష్యమని స్దానిక ఎమ్మెల్యే డా. మురళీనాయక్ అన్నారు.గురువారం మండలంలోని మునిగలవీడులో పిఏసిఎస్,ఐకేపి,నెల్లికుదురులో పిఏసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను స్దానిక ఎమ్మెల్యే మురళీనాయక్ చేతుల మీదుగా అధికారులు,స్దానిక నాయకులతో కలిసి ప్రారంబించారు.ఈ సందర్బంగా ఆయా కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతును రాజును చేయాలనే లక్ష్యంతో వరిదాన్యం క్వింటా ఒక్కంటికి మద్దతు ధర రూ.2389తోపాటు సన్నాలకు బొనస్ రూ.5వందలను కలిపి కొనుగోలు చేసిన దాన్యంనకు 48గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయడం జరుగుతుందని,ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దళారులు చేతిల్లో మోసపొవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరేష్,ఏడిఏ శ్రీనివాస్,పిఏసిఎస్ ప్రత్యేక అధికారి,శ్రీరామగిరి పిఏసిఎస్ చైర్మెన్ గుండ వెంకన్న,మండల కాంగ్రేస్ అద్యక్షులు ప్రభాకర్‌గౌడ్,గుగులోతు బలాజీ నాయక్,పట్నంశెట్టి నాగరాజు,పాపారావు,రాజు,పులి వెంకన్న,మద్ది రాజేష్,పులి నర్స య్యలతోపాటు పలువురు నాయకులు,రైతులు,నెల్లికుదురు,శ్రీరామగిరి పిఏసిఎస్‌ల సిఈఓలు బందారపు యాదగిరి,కత్తుల వెంకన్న,సిరివెన్నెల మహిళాగ్రూపు నిర్వాహాకులు తదితరులు పాల్గొన్నారు.

**ఎర్రబెల్లిగూడెం, వేంచరాజువల్లిలో**..మండలంలోని ఎర్రబెల్లిగూడెం,ఎేంచరాజుపల్లిలలో ఎర్రబెల్లిగూడెం పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఏసిఎస్ చైర్మెన్ పొనుగోటి దేవేందర్‌రావు పాలకవర్గ సభ్యులతో కలిసి గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో సిఈఓ పులి సుభాష్,డైరెక్టర్లు కొయ్యేడి వెంకటేశ్వర్లు,కోటగిరి రమేష్,జెర్రిపోతుల వెంకటయ్య,సారంపల్లి వెంకట్‌రెడ్డి,బాలు,దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

నెల్లికుదురు,నవంబర్ 13, ప్రభాతవార్త

మండలంలోని మునిగలవీడు గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని



ప్రభుత్వం స్వాధీనం చేసుకుని రైతుల వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు కేటాయించాలని కోరుతూ బిజేపి జిల్లా నాయకులు నల్లాని పాపారావు స్దానిక ఎమ్మెల్యే మురళీనాయక్ వినతి పత్రం అందచేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రైతులు పండించిన వరిదాన్యం ఆరపెట్టుకోవడానికి ప్రస్తుతం ప్రవేట్ భూములను ఆశ్రయిస్తు ఇబ్బందులు పడ్తున్నామని,మునిగలవీడు గ్రామానికి చెందిన సర్వే నెం 719లో సింగారం రొడ్డుకు 4.17గుంటలు,మహాబాద్ రొడ్డుకు సర్వేనెం 670లో 2ఎకరాలు మొత్తం 6.17గుంటల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని కొనుగోలు సెంటర్లకు కేటాయించాలని మునిగలవీడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు.

## ఐక్యూఏసీ నూతన సంచాలకులుగా ఆచార్య నరసింహచారి

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 13 ప్రభాతవార్త :

ఇంటర్నల్ క్వాలిటీ అస్సురేన్సు సెల్ (ఐక్యూఏసీ) నూతన సంచాలకులుగా కామర్స్ విభాగ ఆచార్యులు, ప్రస్తుత పి.జి.కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.నరసింహ చారిని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం రెండు సంవత్సరాల కాలానికి నియమిస్తూ ఉత్తర్వులు జారి చేశారు. ఆచార్య నరసింహ చారి ప్రస్తుత సంచాలకులు ఆచార్య జి.షమిత నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. ఆచార్య చారి గతంలో పరిక్షల నియంత్రణ అధికారిగా, అడ్మిషన్‌ల సెల్ జాయింట్ డైరెక్టర్‌గా, డైరెక్టర్‌గా, టీజీ ఐసెట్ కన్వీనర్ గా, ఇంటర్నల్ క్వాలిటీ అస్సురేన్సు సెల్ సంచాలకులుగా, కామర్స్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్‌గా కొంతకాలం పని చేశారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## కబడ్డీ జిల్లాస్థాయి జూనియర్ బాలబాలికల ఎంపిక

రఘునాథపల్లి, నవంబరు 13 ప్రభాతవార్త :

ఈనెల 16 తేదీన స్టేషన్‌ఘనపూర్ పట్టణంలోని శ్రీవాణి గురుకుల విద్యాలయంలో ఉదయం 10.30గంటలకు జిల్లా స్థాయి కబడ్డీ క్రీడాకారుల ఏంపిక ప్రక్రియ ఉంటుందని జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పోగుల సారంగపాణి, కబడ్డీ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల కుమార్ గౌడ్ తెలిపారు. కబడ్డీ ఎంపిక ప్రక్రియకు వచ్చే క్రీడాకారులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డు,ఎస్ఎస్‌సి మెమో వెంట తీసుకొని రావాలని వారు తెలిపారు. బాలికలు 29 డిసెంబర్, 2005 తర్వాత జన్మించిన వారై ఉండి, వయస్సు 20సంవత్సరాల లోపు ఉండాలన్నారు. బాలురు 18 జనవరి, 2006 తర్వాత జన్మించిన వారై ఉండాలని సూచించారు. కబడ్డీ క్రీడలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికైన భాలిక విభాగంలోని క్రీడాకారులు వచ్చేనెల డిసెంబర్ 2తేది నుండి 4తేది వరకు నల్లగొండ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొంటారని వారు తెలిపారు. అదే విధంగా బాలుర విభాగంలో ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 5నుండి 7తేది వరకు మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలి పారు.మరిన్ని వివరాల కొరకు 8328211430 / 9010255898 నంబర్లకు ఫోన్‌చేసి సంప్రదించాలని వారు కోరారు. ఈ సమావేశంలో కబడ్డీ జనగామ జిల్లా అసోసి యేషన్ ప్రధానకార్యదర్శి తోటకూరి గట్టయ్య, కోశాధికారి ఏదునూరి ఉప్పలయ్య, ఫిజికల్ డైరెక్టర్ సాంబన్న పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందచేత

నర్మెట, నవంబరు 13 ప్రభాతవార్త :

నర్మెట మండలం మచ్చుపహాడ్‌కు చెందిన హమాలీ కార్మికుడు మామిడాల ఆగులు బుధవారం గుండెపోటుతో రఘునాథపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంవద్ద మృతి చెందాడు. కాగా, టిఆర్ఎస్ జిల్లా నాయకుడు పెద్దిరాజిరెడ్డి ఐదువేల ఆర్థిక సహాయాన్ని పార్టీ నాయకులతో కలిసి గురువారం కుటుంబ సభ్యులకు అందించి పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ రామిని శివరాజ్, మాజీ ఉపసర్పంచ్ కొంపెల్లి రాజు, మండల సంయుక్త కార్యదర్శి గుండేటి రాజశేఖర్, మామిడాల వెంకటయ్య, వేల్పుల రాజు, గొల్లపల్లి మురళి, గజ్జెల్లి రాజు, జడల వెంకటయ్య, బైరగోని రాజు, భాస్కుల రవి, నాగపురి రాజు, రాయరపు సత్యనారాయణ, కొంపెల్లి రాజేష్, గుండేటి చందర్, మామిడాల వెంకటనరసయ్య, అశోక్, నవీన్ తదితరులు ఉన్నారు.






## ఇసుక లారీ డీ కొట్టడంతో ఒకరు మృతి.

### తప్పించుకు పోయిన ఇసుక లారీ, ఏటూరునాగారంలో పట్టుకున్న పోలీసులు.

మంగపేట నవంబర్13, ప్రభాతవార్త.

మంగపేట మండలంలోని కమలాపురంలో గురువారం రాత్రి ఇసుక లారీ వేగంగా వచ్చి ఢీ కొట్టడంతో కమలాపురం గ్రామానికి చెందిన దుర్గం బాలక్రిష్ణ(35), అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరిగిన ప్రాంతం నుండి ఆగకుండా వెళ్ళిపోయింది. మంగపేట మండలంలోని ఒడగూడెం, పాలాయిగూడెం చుంచుపెల్లి



గ్రామాల్లో నుండి నిత్యం వందలాదిగా ఇసుక క్వారీలు హైదరాబాద్, వరంగల్, రంగారెడ్డి ఇతర దూర ప్రాంతాలకు ఓవర్ లోడ్ తో అతి వేగంగా వెళ్ళుతున్నాయి గ్రామాల్లో కూడా ఇసుక లారీలు వేగాన్ని తగ్గించడం లేదు దీనితో ప్రజల ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయి. ఇదే క్రమంలో కమలాపురం లోని ఎస్సీ కాలనీ సమీపంలో ప్రధాన రహదారిపై పొలం పనులు ముగించుకుని ఇంటికి వస్తున్న బాలక్రిష్ణను వెనుక నుండి వేగంగా వచ్చిన ఇసుక లారీ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఇసుక లారీ డ్రైవర్ అక్కడ ఆగకుండా వేగంగా వెళ్లడంతో స్థానికులు వెంబడించారు. ఏటూరు నాగారం లో లారీని పట్టుకున్నట్లు తెలిసింది. ఇసుక క్వారీ యజమానులు డబ్బు సంపాదనే లక్ష్యంగా దందాలు చేస్తున్నారు. అమాయక ప్రజల ప్రాణాలు ఇసుక లారీల వల్ల పోతున్నా వారు పట్టించుకోరు. నిత్యం ఎన్ని లారీలు ఇసుకను లోడింగ్ చేసి పంపించమని చూస్తున్నారు. అక్రమం గా ఇసుకను గోదావరిలో హద్దులు దాటి అధికారుల అండదండలతో ఇసుక క్వారీ యజమానులు రెచ్చిపోతున్నారు. ఇసుకను తిడుతున్నారు. ఇసుక లారీలు వేగాన్ని నియంత్రించాలని, ఇసుక అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని అధికారులను, ఇసుక కాంట్రాక్టర్ లను స్వయంగా మంత్రి సీతక్క కొడుకు సూర్య ఇప్పటికే అనేక సార్లు హెచ్చరించారు. ఆయన హెచ్చరిక ను అధికారులు, ఇసుక క్వారీ యజమానులు పెడ చెవిన పెట్టడంతో రోడ్డుపై ఎటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. అమాయక ప్రజల ప్రాణాలు పోతున్నాయి. సంఘటన స్థలానికి మంగపేట ఎస్ ఐ. టీ వీ ఆర్ సూరి అక్కడకు చేరుకుని జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. అక్కడ చూసిన ప్రత్యక్ష సాక్షులను జరిగిన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. లారీ ఢీ కొట్టి వెళ్లడంతో ఏటూరు నాగారం పోలీస్ స్టేషన్ కు సమాచారాన్ని అందించడంతో అక్కడ ఇసుక లారీని పట్టుకున్నట్లు తెలిసింది. ఇసుక లారీల ప్రమాదాల్లో మృతి చెందిన కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఎప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక లారీల వేగాన్ని తగ్గించాలని, ఓవర్ లోడ్ ను అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు, తల్లి, తండ్రి ఉన్నారు.

## పంట పొలాల్లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

పర్వతగిరి, నవంబర్ 13, ప్రభాతవార్త

మండలంలోని కొండపాక గ్రామ శివారులోని కొంకపాక గ్రామానికి



చెందిన గడ్డల రాములు వ్యవసాయ పొలంలో గుర్తు తెలియని సుమారు 65 వయస్సు గల వ్యక్తి ఒంటిపై లేత గులాబీ రంగు లుంగీ, నీలి రంగు చొక్కా గల మృతదేహం లభ్యం అయినట్లు ఎస్సై ప్రవీణ్ పేరొన్నారు. రాములు తన వ్యవసాయ పొలం పనులకు వెళ్లగా దుర్వాసనలు రావడంతో పరిశీలించగా మృతదేహం ఉన్నట్లుగా గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు పేరొన్నారు. మృతదేహం వద్ద ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదని, పూర్తి వివరాలుకు పర్వతగిరిఎస్సై ఫోన్ నెంబర్ 87126 85242తో పాటు పోలీస్ స్టేషన్ నెంబర్ 8712685028 లకు సంప్రదించాలన్నారు.




# మాలమహానాడు చలో ఢిల్లీపోస్టల్ ఆవిష్కరణ

మహముత్తారం, నవంబర్ 13, ప్రభాతవార్త



మహముత్తారం మండలకేంద్రంలో జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు బొబ్బిలి రాజు అధ్యర్యంలో నవంబర్ 26 న ఢిల్లీలో జరిగే రాజ్యాంగ హక్కుల సాధన సభ యొక్క చలో డిల్లి పోస్టర్‌ను గురువారం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జాతీయ మాల మహానాడు మంథని నియోజక వర్గ ఇంచార్జ్ కందుగుల రాజన్న మాట్లాడుతూ..నవంబర్ 26న రాజ్యాంగం అమలైన రోజును పురస్కరించుకొని జాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగే రాజ్యాంగ సభ హక్కుల గురించి సభ యొక్క ఉద్దేశమును, రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను కాపాడుకోవాలని అదేవిధంగా వర్గీకరణ సవరించాలని జీవో 99 ద్వారా చేసిన రోస్టర్ పాయింట్ సవరించి 20వ రోస్టర్‌లో మాలలకు మాలోపు కులాలకు రెండు పాయింట్లు కేటాయించాలని దీనికి అన్ని పార్టీలు సహకరించాలని, అదేవిధంగా ఏ రాజకీయ పార్టీ అయినా మాలలకు అన్యాయం చేసిన మాలను చిన్న ఆ పార్టీలకు అందరం కలిసి పార్టీలకతీతంగా బుద్ధి చెప్పడం జరుగుతుందని జాతీయ మాలమాహానాడు మంథని నియోజకవర్గ కమిటీ తరపున హెచ్చరించడం జరిగింది. ఈ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క మాల అంబేద్కర్ అభిమానులు, రాజ్యాంగ అభిమానులు, రాజ్యాంగం ద్వారా లబ్ధి పొందే ప్రతి కార్యకర్త పార్టీలకతీతంగా ఈ యొక్క చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా యూత్ అధ్యక్షులు చకినాల ప్రశాంత్, జిల్లా నాయకులు పక్కల రాజబాపు, బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణచందర్, జంజర్ల తిరుపతి, పంతకాని లస్మయ్య, బొల్లెడ్ల వెంకటి, పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మాజీ సర్పంచ్ చేయూత

కాటారం, నవంబర్ 13, ప్రభాతవార్త



కాటారం మండలంలోని గుమ్మళ్లపల్లి గ్రామానికి చెందిన గోషిక వెంకటేష్ అకాల మరణం చెందాడు. దీంతో గురువారం గుమ్మళ్లపల్లి మాజీ సర్పంచ్ కంకణాల లత- రాజిరెడ్డి (బక్కిరెడ్డి) పరామర్శించారు. మృతుడు వెంకటేష్ కుటుంబానికి 25కిలోల బియ్యం బ్యాగును, రూ.1,000/- నగదును ఆర్థిక చేయూతగా అందజేశారు. ఈసందర్భంగా మృతుడు వెంకటేష్ కుటుంబ సభ్యులు మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేటి నుండి సహకార వారోత్సవాలు

కాటారం, నవంబర్ 13, ప్రభాతవార్త

నేడు ఉదయం 9గంటలకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారెపల్లి(కె) ఆధ్వర్యంలో సహకార వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని సిఈఓ ఎడ్ల సతీష్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా చైర్మన్ తోటపల్లి ప్రశాంత్ చేతుల మీదుగా సహకార జెండా ఆవిష్కరణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున సంబంధిత డైరెక్టర్‌లు, అందరూ సకాలంలో హాజరు కావాలని వారు కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి శ్రీధర్‌బాబు

కాటారం, నవంబర్ 13, ప్రభాతవార్త



కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో బోనాల వెంకటస్వామి-సువర్ణ కూతురు ఆధ్యా శ్రీ - శివకుమార్ వివాహ వేడుకల్లో గురువారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదీంపజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బోడ మమత-నరేష్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సొసైటీ చైర్మన్

మల్హర్‌రావు, నవంబర్ 13, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూరు గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు పాలిశెట్టి లలిత-నరేష్ దంపతుల కుమార్తె అఖిల-శ్రీకృష్ణ వివాహ మహోత్సవనికి తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఇప్ప మొండయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కాంగ్రెస్ నాయకులు ఆకుల శ్రీను, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**-కాటారం మార్కెట్ కమిటీ చైర్‌ఫర్సన్ తిర్మల-సమ్మయ్య**

**-సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం**

కాటారం, నవంబర్ 13, ప్రభాతవార్త



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మధ్య దళారులను నమ్మి విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు అమ్ముకొని లబ్దిపొందాలని కాటారం మార్కెట్ కమిటీ చైర్‌ఫర్సన్ పంతకాని తిర్మల-సమ్మయ్య అన్నారు. కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మీనాక్షి ఆగ్రో కాటన్ ఇండస్ట్రీస్ మిల్లులో సిసిఐ వారి ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని కాటారం మార్కెట్ కమిటీ చైర్‌ఫర్సన్ పంతకాని తిర్మల-సమ్మయ్య గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాపు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చినాల బ్రహ్మారెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు, పాల్గొన్నారు.

## కాటారం పిహెచ్‌సీలో ఎన్‌సీడి స్క్రీనింగ్‌పై అవగాహన

కాటారం, నవంబర్ 13, ప్రభాతవార్త

ఎన్‌సీడి స్క్రీనింగ్ గురించి కాటారం, తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంఎల్‌హశ్రీచ్‌పి డాక్టర్‌లకు ఎన్‌సీడి నర్సింగ్ ఆఫీసర్, ఏఎన్‌ఎంలు పున:శ్చరణ చేశారు. గురువారం కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఎన్‌సీడి పిఓ డాక్టర్ సందీప్ ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించి సమీక్షించారు. ఈసందర్భంగా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సందీప్ కుమార్ మాట్లాడుతూ..నాన్ కమ్యూనికేబుల్ డీజీస్‌లో 30సంవత్సరాలపై అందరికీ బిపీ, షుగర్, క్యాన్సర్(ఓరల్, బ్రేస్ట్) స్క్రీనింగ్ చేసి సకాలంలో ఆన్‌లైన్ చేయాలని తెలిపారు. కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ ఎం.మౌనిక, డిడిఎం మధు, డిపిసీలు, ఆరోగ్య విస్తరణాధికారి మురళీధర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లింగారెడ్డి, నిర్మల, మహిళా హెల్త్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.



## కరస్పాండెంట్‌పై దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు చేపట్టాలి

**-ట్రస్మా జిల్లా అధ్యక్షులు వీరమనేని సంపత్ రావు**

**-కాటారం కూడలిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన**

కాటారం, నవంబర్ 13, ప్రభాతవార్త



హన్మకొండ జిల్లాకేంద్రంలోని స్మైల్ డిజీ ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ వర్మపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ట్రస్మా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వీరమనేని సంపత్ రావు తెలిపారు. ఈమేరకు ట్రస్మా జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం కాటారం ప్రధాన కూడలిలో ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్‌లు, ఉపాధ్యాయులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కరస్పాండెంట్‌పై దాడికి పాల్పడ్డ వారిని చట్టపరంగా చర్యలు చేపట్టి శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రైవేట్ పాఠశాలలు బంద్‌కు పిలుపునిచ్చాయి. నిరసన వ్యక్తం చేసిన వారిలో ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు, గ్రీన్ ఉడ్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆదర్శ విద్యాసంస్థల కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు, సువిద్య పాఠశాల కరస్పాండెంట్ కొట్టె శ్రీశైలం, కేంబ్రిడ్జి పాఠశాల కరస్పాండెంట్ అన్నమనేని పృథ్వీధర్ రావు, విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ బుర్ర వెంకటేష్ గౌడ్, రైజింగ్ స్టార్ పాఠశాల కరస్పాండెంట్ మంజుల రెడ్డితో పాటు జిల్లా పరిధిలోని ఆయా పాఠశాలల కరస్పాండెంట్‌లు, ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాలల సిబ్బంది, ట్రస్మా బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై దాడి హేయమైన చర్య.

**గౌరవాధ్యక్షుడు ఎండి రాజ్ మహమ్మద్.**

చిట్యాల నవంబర్ 13 ప్రభాతవార్త:



హనుమకొండ లోని డిజి స్మైల్ స్కూల్ యజమానిపై పిడిఎస్ యూ నాయకులు దాడి చేయడం హేయమైన చెలియా ని ట్రస్మ జిల్లా గౌరవాధ్యక్షులు మహమ్మద్ రాజ్ మహమ్మద్ అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. దాడికి నిరసనగా చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండలాల్లోని ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేసినట్లు రాజ్ మహమ్మద్ పేర్కొన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమానికి హాజరవుతున్నట్లుగా చెప్పారు. దాడి చేసిన పిడిఎస్ యూ నాయకులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల రమేష్, జిల్లా ఈసీ మెంబర్ మియాపూర్ హరీష్, జిల్లా సభ్యుడు గోళ్ల సతీష్ కుమార్, బండి సంపత్ కుమార్, శ్రీధర్, శ్రీనివాస్, రవికుమార్, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ కౌన్సిలర్

నర్సంపేట, నవంబర్ 13, ప్రభాతవార్త



పట్టణంలోని 10 వార్డుకి చెందిన లక్క సారమ్మ గురువారం తెల్లవారుజామున అకాల మృతిచెందడంతోవారి పార్థివ దేహానికి 10వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ పూలమాల వేసి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థికసహాయం గా 5000 రూపాయలు సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎదరబోయిన రామస్వామి, మామిడాల బిక్షపతి, వలుస సత్యం, డాక్టర్ హరి బాబు, ఎదరబోయిన నవిన్ మూస్కు రాజేందర్, పసునూరి రమేష్, పస్తం ఎల్లా స్వామి, ఆరేపల్లి కిరణ్, బద్రు నాయక్, గ్యార శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు పంట నష్టపరిహారం అందించాలి

నర్సంపేట, నవంబర్ 13, ప్రభాతవార్త



పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలని ఎంసిపిఐ(యు) డివిజన్ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డిమాండ్ చేశారు. నర్సంపేట ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల లక్షల ఎకరాలు పంట నాశనం అయిందని, దీంతో రైతులు దుఖ సాగరంలో మునిగిపోయారని అన్నారు. ఐదు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే కేవలం లక్ష ఎకరాల్లోనే పంట నష్టపోయినట్లు ప్రాథమిక నిర్ధారణకు రావడం సరైనది కాదన్నారు. పంట వేసిన ప్రతి రైతుకు వర్షాల నష్టాల వల్ల పంట నాశనం అయిందని, ప్రతి రైతుకు ఎకరానికి 25వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం తగదని, వెంటనే నష్టపరిహారం అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కలకోట్ల యాదగిరి , విద్యార్థి సంఘం నాయకుడు కల్లేపల్లి రాకేష్ ,అజయ్ , సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## డా.మోహన్‌రావును సన్మానించిన శ్రీసుముఖ పొదుపు సంఘం సభ్యులు

నర్సంపేట, నవంబర్ 13, ప్రభాతవార్త



డాక్టర్ వృత్తిలో 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ సుముఖ పొదుపు సంఘం తరుపున డాక్టర్.ఆర్షనపెల్లి మోహన్ రావుకి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ డాక్టర్.ఆర్షనపెల్లి మోహన్ రావు సార్ వైద్య వృత్తిలో స్వర్ణోత్సవం 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ శుభసందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియపరుస్తూ ఐదు దశాబ్దాల పాటు అందించిన నిస్వార్థ సేవ, అంకితభావం, అవిశ్రాంత కృషి అభినందనీయమని. వేలాది మంది ప్రాణాలను కాపాడి, లెక్కలేనన్ని కుటుంబాలకు మీరు అందించిన ఆశ ఆరోగ్యం వెలకట్టలేనిదన్నారు. రోగుల పట్ల మీరు చూపిన కరుణ, వారికి భరోసా ఇచ్చే మీ మాట,నిరంతరం వైద్యం పట్ల మీరు చూపిన శ్రద్ధ ఎందరికో ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో సుముఖ పొదుపు సంఘం సభ్యులు మొగిలి చంద్రమోహన్, మాదాసి ప్రవీణ్, తిరునగిరి శేషగిరి, పుట్టపాక రవీందర్, నాడెం క్రాంతి, పొదిళ్ల అనిల్, గోనెల నరేందర్, మాదాసి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్య సాధన వైపు అడుగులు వేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి**

నల్లబెల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త



విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదువుకొని స్నేహ సంబంధాలు మెరుగుపరుచుకోవడంతో పాటు లక్ష్య సాధన వైపు అడుగులు వేయాలని జల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో ప్రత్యేకాధికారి సునిత అధ్యక్షతన జరిగిన



ప్రభుత్వ ఆదేశానుసారం స్ఫూర్తి లైఫ్ స్కిల్స్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే సమస్యలు, భావోద్వేగాలను సమర్థవంతంగా అధిగమిస్తూ లక్ష్యాన్ని చేదించే వరకు కష్టపడాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఉన్న సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని క్రమశిక్షణతో విద్యనభ్యాసించి సమాజంలోని సుస్థిర స్థానాన్ని కల్పించుకోవాలన్నారు. ఎస్ఏ-1 పరీక్షల మార్పులను తెలుసుకున్న అదనపు కలెక్టర్ విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి మంచి మార్కులు సాధించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం కమ్యూనికేషన్ స్కిల్స్ స్ఫూర్తి లైఫ్ స్కిల్స్ పేరుతో విద్యార్థులను అభివృద్ధి చేసేందుకు అనేక పథకాలను ప్రవేశపెట్టిందని దానిని ప్రతి విద్యార్థి సద్వినియోగ పరుచుకోవాలన్నారు. అనంతరం పాఠశాలను పరిశీలించి రికార్డుల తనిఖీ చేపట్టడంతో పాటు భోజన శాలను పరిశీలించి విద్యార్థులతో సహపంక్తి భోజనం నిర్వహించారు. స్కిల్స్‌కు సంబంధించిన భోదనలు చేసే ఉపాధ్యాయుల భోదనలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శుభనివాస్, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

**-మేడపెల్లిలో...:** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గురువారం మండలంలోని మేడపల్లి ప్రభుత్వ సెకండరీ పాఠశాలలో పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత భద్రత, సెల్ఫ్ సెక్యూరిటీ అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి స్థానిక రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ మంద సంపత్, ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పలు కార్యక్రమాలపై అవవగాహన కల్పించారు. మార్షల్ ఆర్ట్స్‌పై ప్రతి విద్యార్థి పట్టు సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల నిరసన

నెక్కొండ, నవంబర్ 13, ప్రభాతవార్త



నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలో జరిగిన ఆటో ప్రమాదంలో గాయపడ్డ ఘటనకు సంబంధించి మండల విద్యా వనరుల కేంద్రంలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఎలాంటి సంబంధం లేకుండా వారిని బాధ్యులుగా చేస్తూ ప్రభుత్వము, ప్రభుత్వ విద్యా శాఖలో పనిచేస్తున్న అధికారులు ఉద్యోగం నుంచి టర్మినేట్ చేసిన విధానం ఉపసంహరించుకోవలని ఆఉద్యోగిని తిరిగి విధులలోకి తీసుకోవాలని దీన్ని నిరసిస్తూ నెక్కొండ మండలంలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో తమ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల బాధ్యులు పాసికంటి జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల నుంచి మండల విద్యా వనరుల కేంద్రానికి విద్యార్థులను పంపించిన ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు దీనికి నైతిక బాధ్యతను వహించవలసి ఉంటుంది కాని సమగ్ర శిక్ష ఉద్యోగులను బాధ్యులుగా చేస్తూ టర్మినేషన్ విధానాన్ని విద్యాశాఖ అధికారులు సమగ్ర శిక్ష ఉద్యోగులను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు అదే కాక తెలంగాణ ప్రభుత్వము కాంట్రాక్టు విధానానికి వ్యతిరేకం అని చెప్పుకుంటూ కాంట్రాక్టు ఉద్యోగులను శ్రమ దోపిడీ గురిచేస్తూన్నారు ,కాంట్రాక్టు ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పిలు రమేష్,చారి,లావణ్య,సుమలత, ఐఈఆర్‌పీ అంజయ్య ,మెసింజర్ వసత పాల్గొన్నారు.

## అసంక్రమిత వ్యాదుల సర్వేను విజయవంతం చేయాలి

నల్లబెల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త



ప్రభుత్వం చేపట్టిన అసంక్రమిత వ్యాదుల ఇంటింటి సర్వేను మార్చి 31లోపు పూర్తి చేసి విజయవంతం చేయాలని ఎన్‌సీడీ జిల్లా ప్రాజెక్టు అధికారి డా.రవీందర్ పేర్కొన్నారు. మండలంలోని రుద్రగూడెం సబ్‌సెంటర్‌ను గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించి రికార్డులు తనిఖీ చేపట్టారు. అనంతరం స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంక్రమిత వ్యాదుల సంక్రమణకు సంబంధించిన సర్వేను ప్రభుత్వం ఇచ్చిన సమయంలోపు వేగవంతంగా పూర్తి చేసి వ్యాదుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు ఉన్నారు.

## ఎమ్మార్వోను సత్కరించిన వయోవృద్ధుల సంక్షేమ సంఘం సభ్యులు

చెన్నారావుపేట, నవంబర్ 13, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండలంకు చెందిన వయోవృద్ధుల సంక్షేమ సంఘం సభ్యులు గురువారం చెన్నారావుపేట మండల తహసిల్దార్ దిల్వార్ మహమ్మద్ హబీబ్ అలీని ఘనంగా సత్కరించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ వారి సమస్య పట్ల సానుకూలంగా స్పందించి వారి సమస్యలపై ఎలాంటి ఇబ్బందులు ఉన్న వారి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. వయో వృద్ధుల సంక్షేమం అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, వరంగంటి మల్లయ్య, స్వామి, కృష్ణమూర్తి, కంది నారాయణ రెడ్డి, నరసింహ చారి, బాబు, తోట ఆనందం, ముత్యం సాంబయ్య, అడప సత్తయ్య, గట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిర్మూలనపై వ్యాసరచన

చెన్నారావుపేట, నవంబర్ 13, ప్రభాతవార్త

బాల్య వివాహాల నిర్మూలన కోసం వ్యాసరచన పోటీలను జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో షేర్ ఎన్జీవో వారి సహకారంతో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రిన్సిపల్, ఎంఈఓ బైరి సరళ అధ్యక్షతన జల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ హబ్ జనరల్ స్పెషలిస్ట్ హర్షిత మాట్లాడుతూ బాల్య వివాహల నిర్ములన ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించి టోల్ ఫ్రీ నెంబర్స్ 1098,181,14567,1930 గురించి తెలియజేశారు. షేర్ ఎన్జీవో ప్రశాంతి మాట్లాడుతూ బాల్య వివాహ నిర్మూలన చట్టాన్ని వివరించారు. డిసిపియు నుండి శ్వేత మాట్లాడుతూ పోక్సో యాక్ట్ నేటి సమాజంలో జరుగుతున్న సంఘటనల గురించి తెలియజేశారు. బాల్య వివాహాల నిర్మూలించడం గురించి వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ఎంతో ఆసక్తిగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, పిల్లలు పాల్గొన్నారు.



# రైతులను ముంచే పరిస్థితి చేస్తే చర్యలు తప్పవు

-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
-కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి..
-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
వానాకాలం 2025-26 ధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం






**ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో** దొడ్డిదారిన రైతులను ముంచాలనే ఆలోచన మానుకోవాలని, రైతును ముంచే పరిస్థితి చేస్తే కఠిన చర్యలు తప్పవని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు హెచ్చరించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా పౌర సరఫరాల శాఖ, సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, డిఆర్డీఓ, రవాణా తదితర శాఖలతో వానాకాలం ఖరీఫ్ 2025-26 ధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కొనుగోలు జరిగిన వెంటనే రైతులకు ట్రక్ షీట్ ఇవ్వాలని, ధాన్యం విక్రయించిన తరువాత రైతుకు ఎలాంటి సంబంధం లేదని కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలదే బాధ్యతని తెలిపారు. తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యం రవాణాలో ఇబ్బందులకు గురిచేస్తే లైసెన్సులు రద్దు చేస్తామని తెలిపారు. పోలీస్, రవాణా అధికారులు లారీలు తనిఖీ చేయాలని ఆదేశించారు. లారీలు సకాలంలో రాక రైతులు ట్రాక్టర్ల ద్వారా రవాణా చేస్తున్నారని, ట్రాన్స్ పోర్టర్లు రైతులకు డబ్బులు ఇవ్వక ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్టర్లు రైతులు పక్షాన ఉండాలని వ్యాపార దృష్టితో కాకుండా రైతుల పక్షాన ఉండాలని సూచించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉండాలని తెలిపారు. అకాల వర్షాలు వస్తే ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎత్తు ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఏర్పాటు వల్ల వర్షాలు వస్తే ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. కొనుగోలు చేసిన 48 గంటల్లో చెల్లింపు చేసేందుకు ట్యాబ్ ఎంట్రీలు సత్వరం పూర్తి చేయాలని ఆదేశించారు. గత సంవత్సరం ట్రాన్స్ పోర్ట్ సమస్య వచ్చిందని ఈ సంవత్సరం అలాంటి సమస్య రాకుండా 5 మంది కాంట్రాక్టర్లతో పోలీస్, రవాణాశాఖ అధికారులు సమావేశం నిర్వహించాలని సూచించారు. రవాణాకు ఇబ్బంది పెడితే లైసెన్సు రద్దు చేయాలని ఆదేశించారు. టెండర్ సమయంలో ఎక్కువ వాహనాలు పెడుతున్నారని రవాణాకు వచ్చేసరికి తక్కువ వాహనాలు ఇస్తున్నారని తెలిపారు. మండల స్థాయిలో పోలీస్, వ్యవసాయ, రెవిన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. వరి కోత యంత్రాలు 18 నుండి 26 ఆర్పిఎంతో వరి కోయడం వల్ల తాలు తక్కువ వచ్చే అవకాశం ఉందని వరికోత వాహనదారులకు మండల స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కొనుగోలు సక్రమంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులను వ్యవసాయ రెవిన్యూ పోలీస్ అధికారులు తనిఖీ చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు ఇన్చార్జిలు రవాణాలో ఎన్ని క్వింటాలు ధాన్యం పంపిస్తున్నాం అన్నది వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, పౌర సరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, ఆర్టిఓ మహమ్మద్ సంధాని, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి బాబూరావు, డిఆర్డీఓ బాలకృష్ణ, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, డిఎస్పీ సంపత్ రావు, సింగిల్ విండో చైర్మన్లు, కొనుగోలు కేంద్రాల సీఈఓలు, ఏపీఎంలు, డిపిఎంలు, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులు పరిష్కారంలో ప్రగతి రాకుంటే చార్జెస్ ఫ్రేమ్ చేస్తాం

-తహశీల్దార్లను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
ఆశించిన స్థాయిలో ప్రగతి కనబడకపోవడంపై అసంతృప్తి వ్యక్తం



**ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో** భూ భారతి, రెవెన్యూ సదస్సులు, సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారంలో ప్రగతి రాకుంటే చార్జెస్ ఫ్రేమ్ చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను హెచ్చరించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో భూ భారతి, రెవెన్యూ సదస్సులు, సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారంపై అన్ని మండలాల తహ సిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శనివారం వరకు రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించి పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. లక్ష్యాన్ని పూర్తి చేయని తహసిల్దారులకు చార్జెస్ ఫ్రేమ్ చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఆరు నెలలు గడిచినా దరఖాస్తుల పరిష్కారంలో ఆశించిన స్థాయిలో ప్రగతి కనబడకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తప్పవని, అవసరమైతే చార్జీలు ఫ్రేమ్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తులను శనివారం నాటికి పూర్తిచేయాలని, రేయింబవళ్లు పనిచేసి పూర్తి చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. దరఖాస్తులు పరిష్కారంపై ప్రభుత్వం చాలా ఫోకస్ చేస్తున్నదని, ప్రతి వారం సిసిఎల్ఏ సమీక్ష నిర్వహిస్తున్నారని జాప్యం చేయొద్దని ఆయన స్పష్టం చేశారు. ప్రతి సమావేశంలో పూర్తి చేస్తామని చెపుతున్నారు కానీ ఇంకా పెండింగ్ ఉన్నాయని కారణాలు చెప్పొద్దని అన్నారు.దరఖాస్తు తిరస్కరించిన సందర్భంగా కారణాలను పోర్టల్ లో అప్లోడ్ చేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి ఆర్డీఓ రవి, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## మిల్లర్లు తక్షణమే బ్యాంకు గ్యారెంటీస్ సమర్పించాలి..

-జిల్లా అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్
-ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనిచేసి రైతులకు ఇబ్బందులు కల్గకుండా చూడాలి..

**ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో** రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధ్యక్షతన గురువారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని రైస్ మిల్లర్లతో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..వానాకాలం ధాన్యం కొనుగోలు కార్యక్రమం సజావుగా సాగేందుకు మిల్లర్లు తక్షణమే బ్యాంకు హామీలు (బ్యాంక్ గ్యారెంటీస్) సమర్పించాలని సూచించారు. ధాన్యం రవాణా, ఎండబెట్టడం, తూకం ప్రక్రియల్లో ఎటువంటి ఆటంకం రాకుండా మిల్ పాయింట్ల వద్ద తగిన కార్మికులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని మిల్లర్లు సమయానికి అన్లోడింగ్ చేసి కొనుగోలు కార్యకలాపాలు వేగవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనిచేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. సమావేశంలో సివిల్ సప్లైస్ అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, జిల్లా మిల్లర్స్, తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ఎక్సైజ్ శాఖలో పట్టుబడ్డ వాహనాల వేలం

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** ములుగు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వేర్వేరు కేసుల్లో జప్తు చేయబడిన వాహనాలను 14 నవంబర్ 2025న ఉదయం 11 గంటలకు ఉన్నది ఉన్నట్లుగా జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా వారి ఆధ్వర్యంలో వేలం వేయబడును.ఆసక్తి గలవారు వాహనం ధరలో 50!! ధరావతు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలి. వేలంలో వాహనం పొందినవారు అదే రోజు పూర్తి సొమ్మును చెల్లించి వాహనమును తీసుకొని వెళ్ళవలెను లేనియెడల ధరావత్ సొమ్మును జప్తు చేయబడును. వాహనం పొందిన వారు తగిన జీఎస్టీ చెల్లించవలెను. తుక్కు రూపంలో గల వాహనాలను కట్ చేసి మాత్రమే తీసుకెళ్లవలెనని ములుగు ఎక్సైజ్ సీఐఎం సుధీర్ కుమార్ తెలిపారు.

## గెజిటెడ్ ఆఫీసర్స్ భవన నిర్మాణానికి భూమి పూజ

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లాలో గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, టిఎన్జీవోస్ యూనియన్ భవనాల శంకుస్థాపన మంత్రి సీతక్క చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు ఎం సంపత్ రావు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., టీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఉద్యోగుల యొక్క సంక్షేమం కోసం మా ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని తెలియజేశారు. ఉద్యోగుల సంక్షేమం కోసం మరి కొన్ని కార్యక్రమాలు చేపట్టి వారికి ఏజెన్సీ ప్రాంతాలలో కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉద్యోగం చేసుకునే విధంగా సదుపాయాలు కల్పిస్తామని తెలియజేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీజీవో టీఎన్జీవో భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయుటకు వసతులు సమకూరుస్తా మనీ ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తామని తెలియజేశారు.టీజీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమ భవన నిర్మాణానికి, గృహ నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రి సీతక్కని కోరడం జరిగింది. భవన నిర్మాణాలకు అనుమతించిన జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ ఏ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జగన్మోహనావు, టీఎన్జీవో ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు సెక్రెటరీ చైతన్య డిజిఓ యూనియన్ సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, సంఘ నాయకులు దీప, కోల రాజేష్ గౌడ్ ఆసనాల శ్రీనివాస్ రాజ్ కుమార్ కిరణ్ కుమార్ శిరీష, కొమురయ్య, రఫిక్, ప్రవీణ్, రాజు, ప్రకాష్ రెడ్డి యశ్వంత్ సంఘ నాయకులు అధికారులు నాన్ గెజిటెడ్ ఉద్యోగులు ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం



**గార్ల,నవంబర్13,ప్రభాతవార్త:** మహిళ అదృశ్యమైన సంఘటన మండలం లోని బుద్దారం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై సాయికుమార్ వివరాల ప్రకారం మండలం లోని బుద్దారం గ్రామానికి చెందిన వాంకుడోత్ శంకర్ తన భార్య సంధ్య ఇంట్లో పనిచేయకుండా ఫోన్ చూస్తుందని మందలించి తాను పనికి వెళ్లగా ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటినుండి వెళ్లిపోయింది. చుట్టుప్రక్కల గ్రామాలు, బంధువుల ఇంట్లో వెతికినా ఆచూకీ దొరుకక పోవడంతో అతని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఆధ్యాత్మిక కేంద్రంగా రామప్ప సరస్సు

20 ఎకరాల రామప్ప సరస్సు స్థలంలో
ద్వీపం అభివృద్ధి పనులు
ములుగు అంటేనే పర్యాటక ప్రాంతం.
ప్రజా సంక్షేమం, అభివృద్ధి రెండు కండ్ల లాంటివి.
రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి,
గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ
మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** ములుగు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, ములుగు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్నదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం వెంకటాపూర్ మండలం లోని పాలంపేట రామప్ప సరస్సు లో 13 కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన ద్వీపం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి లతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రామప్ప సరస్సు లో ద్వీపం అభివృద్ధి చేయటానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగా శివుడి విగ్రహం ఏర్పాటు చేయడానికి, చెరువు మధ్యలో 20 ఎకరాల స్థలం ఉండగా ఏడు ఎకరాలలో టూరిజం శాఖ ద్వీపం నిర్మాణం చేపట్టడం జరుగుతుందని వివరించారు. రామప్ప సరస్సులో ఎంత నీరొచ్చినా ఎలాంటి ఇబ్బందులు కలవకుండా పనులు పూర్తి చేయడం జరుగుతుందని, సహజ సిద్ధమైన ఈ ప్రాంతంలో ఆధ్యాత్మికంగా యోగ, పూజలు, శివతాండ నృత్యాలు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఎనిమిది వందల సంవత్సరాల చరిత్ర కలిగిన రామప్పకు ఇప్పటికే యునిస్కో గుర్తింపు వచ్చిందని, ఆలయ సమీపంలో ఆడిటోరియం నిర్మాణం పూర్తి కావడమే కాకుండా ఆలయాల పునరుద్ధరణ పనులు చురుకుగా కొనసాగు తున్నాయని తెలిపారు. ములుగు మండలం ఇంచర్ల గ్రామ సమీపంలో 35 కోట్ల రూపాయలతో హంపి థియేటర్ ను ఏర్పాటు చేసి హస్తకళల తయారీకి అవకాశం కల్పించడం జరుగుతుందని, 125 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా పాఠశాల భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అన్నారు. అదే ప్రాంతంలో విలేజ్ పార్క్ తో పాటు నూనె తయారు చేసే కంపెనీ ఏర్పాటు కాబోతున్నదని, గోవిందరావు పేట మండలం లక్నవరం సరస్సులో మరికొన్ని ఐలాండ్ లా నిర్మాణం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. తాడువాయి మండలం మేడారంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల పున నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, మంగపేట మండలం మల్లూరు లోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వివరించారు. బోగోత జలపాతం వద్ద పర్యాటకులపై నీరు పడే విధంగా వంతెనలను ఏర్పాటు చేయబోతున్నామని, బ్లాక్ బెర్రీ తిరిగి ప్రారంభించడం జరిగిందని అన్నారు. ములుగు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సిసి రోడ్ల ఏర్పాటుతో పాటు లింకు రోడ్ల పనులను పూర్తి చేయడం జరిగిందని, ఆయా గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచామని అన్నారు. వచ్చే డిసెంబర్ కాలానికి తాము అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని, ప్రజా సంక్షేమం, ప్రభుత్వ అభివృద్ధి తమకు రెండు కలలాంటిమని తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో ములుగు నియోజకవర్గ ఏలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, తాము అధికారంలోకి వచ్చిన అనంతరమే విద్య, వైద్యం, అభివృద్ధి, పర్యాటక ప్రాంతం అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్రంలోనే ములుగు జిల్లాను అభివృద్ధిలో ముందు స్థానంలో నిలిచేలా కృషి చేస్తున్నామని, కాకతీయులు, సమ్మక్క సారక్క తిరిగిన ఈ ప్రాంతం ఎంతో చరిత్ర కలిగి ఉందని వివరించారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగుతున్నదని అన్నారు. అభివృద్ధి కార్య క్రమాలను చురుకుగా కొనసాగించి భావితరాల వారికి అందిస్తామని, తాము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని సీతక్క కోరారు. రామప్ప సరస్సులో మరో శివుని విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం ఇంజనీరింగ్ డిఈ ధనరాజ్, ఏ ఈ విజయ్, తహసిల్దార్ గిరిబాబు, ఎంపీడీవో రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చేన్నోజు సూర్య నారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భగవాన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోటి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, నాయకులు మిల్కూరి ఐలయ్య, మాడుగుల రమేష్, మరియు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సుమ

***ప్రభాతవార్త ఏటూర్ నాగారం నవంబర్ 13:***

మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు దాస గాని సుమ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలోమండల కేంద్రం లోని డిగ్రీ కళాశాల లో జిల్లా అధ్యక్షుడు రవి తెజ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధి గా ఎస్ఎఫ్ఐరాష్ట్ర కమిటీ సభ్యురాలు దాసగాని సుమ హాజరై మాట్లాడుతూ మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయన్ని అన్నారు. మహిళలు విద్యార్థినీల పైన అత్యాచారాలు పెరిగిపోయాయని అదే విధంగా ప్రతి నిమిషానికి మహిళల పైన దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు సేఫ్టీ నాప్కిన్స్ అందించాలని ప్రభుత్వన్నీ కోరారు. ఈ రాష్ట్ర విద్యార్థినీలకు ఎస్ఎఫ్ఐ అండగా ఉంటూనే ఆడపిల్లలను పుట్టనిద్దాం చదవనిద్దాం ఎదగనిద్దాం కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకు వెళ్లడం జరుగు తుందని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో విద్యార్థినిలకు అందజేస్తామన్న స్కూటీల హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థిని లకు నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు జిల్లా కార్యదర్శి రవి మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి




వచ్చినప్పటినుండి విద్యారంగానికి దేశం లో నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫలమైందని ఉన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి కాషాయ కరణను చేయడం సరి కాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం భారతదేశాన్ని రెండు దేశాలుగా విభజిస్తుందని అన్నారు ఒకటి షైనింగ్ ఇండియా మరొకటి సఫరింగ్ ఇండియాగా మారుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగంలో పేద ధనిక అనే భావనను తీసుకురావడం సరికాదని అన్నారు.అనంతరం నూతన కన్వీనింగ్ కమిటీ 10మంది తో ఎన్నుకున్నారు జిల్లా కన్వీనర్ గా మధులత కోకన్వీనర్ గా మనస స్రవంతి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలు నాయకులు మమతా రామలక్ష్మి మనవిత దామిని జ్యోష్నా కావ్య శభానా తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల భర్తీకి జాబ్ మేళా

**మల్యాల , ప్రభాతవార్త** ప్రైవేట్ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయుటకు గాను ఆసక్తిగల నిరుద్యోగ యువతీ, యువకులకు ఈనెల 15న జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరెట్ లో గల జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సత్తెమ్మ ఒక ప్రకటనలో తెలిపారు, అపోలో హోమ్ కేర్ లో ( 50), కృషి విజ్ఞాన్ కేంద్రంలో ( 67) ఖాళీలను భర్తీ చేయడం గాను ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు, కలెక్టరేట్ రెండవ అంతస్తులోని రూమ్ నెంబర్ 218 లో జరిగే జాబ్ మేళాలో పాల్గొనాలని ఉపాధి కల్పనా అధికారి కోరారు,

# ఏటూర్‌నాగారం వార్త

## కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీలో రమేష్ సంపత్

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :





వెంకటాపూర్ కల్లు గీత కార్మికుల సమస్య ల పరిష్కారం కొరకు నిరంతరం పనిచేస్తామని సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులి రమేష్ గౌడ్ జిల్లా సహాయకార్యదర్శ మామిండ్ల సంపత్ గౌడ్ అన్నారు. ఈమెరకు ఈనెల 8 న జరిగిన కేజీకేస్ జిల్లా మహా సభ లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందనివారు అన్నారు. మండలం లో గౌడ్ సోదరులందరూ సమస్యలు ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలనీ వారు కోరారు. మా మీద నమ్మకం తో జిల్లా కమిటీ లోకి తీసుకున్నందుకు జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్. జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లకు జిల్లా లోని కల్లు గీత కార్మికులకు అభినందనలు తెలిపారు


## గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరిపై కేసు నమోదు

నెక్కొండ, నవంబర్ 13, ప్రభాతవార్త



గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరి వ్యక్తులను పట్టుకొని గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ ఎస్ శ్రీనివాస్ తెలిపారు. నెక్కొండ బస్టాండ్‌లో గంజాయి సరఫరా చేస్తున్నారని సమాచారం మేరకు వెల్లగా అనుమానాస్పదంగా ఉండి, పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వెంటనే సిబ్బంది సహకారంతో వారిని పట్టుకొని విచారించగా పాల్వంచకు చెందిన కంపల్లి రామకృష్ణ, రావూరి వెంకటేష్ అనే వీరిద్దరూ వేరే ప్రాంతాల నుండి గంజాయిని తక్కువ ధరకు తెచ్చి ఎక్కువ లాభాలు కమ్మి డబ్బులు సంపాదించాలని దేశంతో పాల్వంచ నుంచి వరంగల్‌లో ఎక్కువ ధరలకు అమ్ముతున్నట్టు ఒప్పుకున్నారు. వారి వద్ద నుంచి 4.5కేజీల గంజాయి, సుమారు 2,25,000/ రూ.,ల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు, ఒక సెల్ ఫోన్ సీజ్ చేసి వారిపై కేసు నమోదుచేసి, అరెస్ట్ చేసినట్లు నెక్కొండ సిఐ ఎస్ శ్రీనివాస్ తెలిపారు. వారితోపాటు సిబ్బంది ఏఎస్సై, కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## తెలంగాణ గడ్డ గర్వించదగ్గ యెధుడు కాళోజి



బయ్యారం,నవంబర్13,ప్రభాతవార్త: తెలంగాణ గడ్డ గర్వించదగ్గ కలం యెధుడు కాళోజి నారాయణరావు అని తెలంగాణ ఉద్యమకారుడు వన్నం రామారావు అన్నారు. గురువారం కాళోజి వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక అంటూ అక్షరాలను ఆయుధాలుగా చేసి పాలకులపై ఎక్కుపెట్టిన తెలంగాణ తొలిపొద్దు కాళోజి అని కొనియాడారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, తెలంగాణ విముక్తి కోసం కాళోజి చేసిన పోరాటాన్ని రామారావు గుర్తుచేసుకున్నారు.

# 42 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలి

**పరకాల నవంబర్ 13 (ప్రభాత వార్త)**

బీసీలకు రాజకీయ విద్య ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆల్ ఇండియా వాల్మీకి యూత్ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సోదా రామకృష్ణ డిమాండ్ చేశారు.గురువారం పరకాల పట్టణం లోని బస్టాండ్ కూడలి వద్ద బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (బిసి.జేఏసీ) ఆధ్వర్యంలో బీసీల ధర్మ పోరాట దీక్ష ను సోద రామకృష్ణ దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారంగా కుల గణన చేసి బీసీలకు విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయాలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తూ శాసనసభలో తీర్మానం చేసి ఆమోదం కోసం గవర్నర్ కు పంపించారన్నారు. గవర్నర్ వద్ద బిల్లును పెండింగ్ పెట్టి కాలయాపన చేస్తుంటే చిత్త శుద్ధితో జీవో విడుదల చేయడం జరిగిందన్నారు. రాజ్యాంగబద్ధంగా బీసీలకు రావలసిన హక్కులు, రిజర్వేషన్లకు ఆ చట్టాన్ని పార్లమెంటు శీతాకాల సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వం బీసీ 42 శాతం బిల్లు పెట్టి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్చార్జి ఆముదాలపేల్లి మల్లేష్ గౌడ్, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు



డాక్టర్ మడికొండ శ్రీను, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పద్మశాలి సంఘం నాయకులు పోరండ్ల సంతోష్, సమన్వయ కమిటీ సభ్యులు ఒకటవ వార్డు మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, సీతారాంపూర్ మున్నూరు కాపు సంఘం నాయకులు నల్లెల్ల అనిల్ కుమార్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కోడెల శ్రీనివాస్, గౌడ సంఘం అధ్యక్షులు బండి సదానందం గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు మార్క రఘుపతి గౌడ్, రజక సంఘం అధ్యక్షుడు మాదాసి రామ్మూర్తి, వడ్ల సంఘం నాయకులు బాలాజీ స్వామి, కామరెడ్డి పల్లె బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోడెల సతీష్, ముదిరాజ్ సంఘం నాయకులు దామ అనిల్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు దొమ్మాటి సతీష్, రాయపర్తి శ్రీధర్, బిసి జాయింట్ రియాక్షన్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**పరకాల నవంబర్ 13 (ప్రభాత వార్త)**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి జరుగుతుందని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారంనడి కూడ మండలంలోని. చర్లపల్లి, పులిగిల్ల ,రాయపర్తి, నర్సక్కపల్లి,చౌటుపర్తి, నడికూడ ,ధర్మారం, కంఠాత్మకూర్ గ్రామాలలో 1కోటి43 లక్షలతో చేపట్టిన సి ఆర్ ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు రేవూరి ప్రకాష్ రెడ్డి శంకుస్థాపన చేశారు.తోలుత వెంకటేశ్వర్లపల్లి గ్రామం నుండి నర్సింగాపూర్ గ్రామం వరకు ఎస్టి ఎస్డిఎఫ్ నిధులతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్ ను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి లక్ష    ్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి



మహర్దశను చేరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు..రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,రైతులు దళారులను నమ్మి మొసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచ్ లు, ఎంపిటిసిలు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవిష్యత్ వరదలను తట్టుకునేలా ప్రత్యేక కార్యాచరణ

**..ప్రభాతవార్త సుబేదారి**

:భవిష్యత్ లో అకాల వర్షాల ప్రభావం వల్ల నష్టాలు సంభవించకుండా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అధికారులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు సూచించారు.గురువారం రోజున నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి,నగర కమిషనర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి 31 వ డివిజన్ హంటర్ రోడ్డులోని నందిహిల్స్ కాలనీలో పర్యటించారు.పై నుంచి వచ్చే కాలనీ నీరు వెళ్లి నాలాను నిశితంగా పరిశీలించారు.భవిష్యత్ కాలంలో ఎటువంటి వరదలు వచ్చినా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మామిళ్ల రాజు, మాజీ కార్పొరేటర్ మోహన్ రావు,టీపీసీసీ జగన్ మోహన్ రెడ్డి,కాలనీ పెద్దలు లిజు సుబ్బరాజు, పొగాకుల శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ గొంది జగన్, పసునూటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ అయిన ఉద్యోగుల బకాయిలు చెల్లించండి

**నవంబర్ 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ బకాయిల సాధన కమిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏకశిలా జయశంకర్ పార్కు వద్ద" ధర్నా ఖికార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమం ను ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ మరయు వి.బాబురావు పూర్వ ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రారంబించారు. అనంతరం రాష్ట్ర కో కన్వీనర్ జిల్లా అధ్యక్షుడు శ్రీదర్ల ధర్మేంద్ర అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అధ్యక్షుడు ప్రారంభోపన్యాసం చేస్తూ మార్చి 2024 నుండి రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గతంలో కలెక్టర్ల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞాపన పత్రములు కూడా సమర్పించడమైనది. కానీ ప్రభుత్వం నుండి ఏ విధమైన స్పందన రాక పోవడం తో ఈ రోజు గురువారం" ధర్నా "కార్యక్రమం చేపట్టడం జరిగింది అని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని అన్నారు. శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదనా చారి సంఘీభావంగా ధర్నా కార్యక్రమం కు హాజరై మాట్లాడుతూ..మీ బాధలు మాకు అర్థమైనవని రిటైర్మెంట్ బకాయిలు మరియు బెనిఫిట్స్ ఆపడం సరికాదు వెంటనే చెల్లించాలని నేను శాసనమండలి లో పోరాడుతానని హామీ ఇచ్చారు వారితో పాటు మాజీ శాసనసభ్యులు వినయ్ భాస్కర్, పూర్వ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు ధర్నా కార్యక్రమానికి సంఘీ భావం ప్రకటించారు.ఈ కార్యక్రమములో భారత్ బచావో నాయకులు వెంగళ్ రెడ్డి, సాధన కమిటీ అసోసియేట్ అధ్యక్షులు కందుకూరి టీఎస్ యుటిఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్, సాధన కమిటీ అసోసియేట్ అధ్యక్షులు . ఎండి మహబూబ్ అలీ, జాయింట్ సెక్రెటరీ ఎండి.అబ్దుల్ గఫార్, సహ కార్యదర్శులు ఇంద్రసేనారెడ్డి, ఎం.లక్ష్మయ్య, అశోక్ మాట్లాడుతూ మార్చి 2024 నుండి నవంబర్ 2025 వరకు రిటైర్ అయిన ఉద్యోగ,



ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన రిటైర్మెంట్ బకాయిలను 20 నెలలు గడిచినా చెల్లించకపోవడం దారుణమని, పెన్షనర్లను మానసికంగా వేధించడమేనని, తీవ్ర అనారోగ్యానికి గురి చేయడం ప్రభుత్వానికి సరియైనది కాదని వక్తలు డిమాండ్ చేశారు.ఇప్పటివరకు రిటైర్ అయిన ఉద్యోగులకు బకాయిలు చెల్లించకపోవడంతో పెన్షనర్లు పిల్లల పెండ్లి చేయలేక, ఇల్లు కట్టుకోలేక, చేసిన అప్పులు తీర్చలేక, బ్యాంకు ఈయంఐ లు చెల్లించలేక వృద్ధ తల్లి దండ్రులను చూసు కోలేక నానా ఇబ్బందులకు గురిఅవుతూ,తమ ఆరోగ్యాన్ని బాగు చేసుకోలేని దయనీయమైన స్థితిలో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపుగా 20 మంది రిటైర్డ్ అయిన పెన్షనర్లు రిటైర్మెంట్ బకాయిలు రాకపోవడంతో బాధతో, కృంగిపోయి, ఆరోగ్యం క్షీ ణించి చనిపోవడం జరిగినది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపుగా 13000 మంది రిటైర్డ్ అయ్యారు. కాబట్టి తెలంగాణ ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి రాష్ట్రంలోని 13 వేల మంది రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాలను కాపాడాలని, వెంటనే రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలు అన్నింటిని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా శిబిరానికి 120 మంది వరకు హాజరైనారు హాజరైన వారిలో పి.అశోక్ ,రఘువీర్, డాక్టర్ దుర్గం రవి, మిరియాల రమేష్, కె. శ్రీనివాస్, పి.రాజి రెడ్డి,పి.సంజీవ రెడ్డి, సారయ్య, రాజేందర్, కే.శ్యామ్ రావు, జే.మహేందర్ రావు, ఎం.సంజీవరెడ్డి, సాంబయ్య, శ్యాంసుందర్, డాక్టర్ బి. కృష్ణమూర్తి, సి.హెచ్. సంజీవ రావు, వాసుదేవ్, వి.కొమురెల్లి, వసుమతి, మూర్తి, తదితరులు 120 మంది పాల్గొన్నారు.




# పరకాల రహదారులు లారీల మయం

**ఇళ్ళకు వెళ్లాలంటే భయం .. అడ్డగోలుగా దుమ్ము ధూళీ**

**( పరకాల ప్రభాత వార్త)**

పరకాల నియోజకవర్గ కేంద్రం పరిధిలోని ప్రధాన రహదారులన్నీ లారీలు, భారీ వాహనాల మయంగా మారాయి. ఆ రోడ్లపై ఇళ్ళకు వెళ్లాల్సిన వారు అపారమైన అడ్డగోలు దుమ్ము, ధూళీతో జంకుతున్నారు. నిత్యం రాత్రి పగలు తేడా లేకుండా ప్రధాన రహదారులపై భారీ వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుంటాయి. ఆ రహదారులకు ఇరువైపుల దుకాణ సముదాయాలు, షాపింగ్ కాంప్లెక్స్ లు, నివాస గృహాలు ఉంటాయి. వాహనాల రద్దీతో లేస్తున్న దుమ్ముతో దుకాణదారులు, గృహస్తులు పలుమార్లు శుభ్ర పరుచుకోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. దీంతో జనం బెంబెలెత్తుతున్నారు. ఉదయం పూట విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే సమయంలో ఆ వాహనాలు ఆటంకంగా పరిణమిస్తున్నాయి. అలాగే ప్రమాదాలు సంబంధించిన ఉదంతాలు కూడా ఉన్నాయని స్థానికులు భీతిల్లుతున్నారు. అలాంటి భారీ వాహనాలను కట్టడి చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడం విమర్శలు తావిస్తోంది.

# అన్నదానం పవిత్రమైన ఓ గొప్ప సంస్కృతి

**పరకాల నవంబర్ 13 (ప్రభాత వార్త)**

అన్నదానం పవిత్రమైన ఒక గొప్ప సంస్కృతి అని బీజేపీ సీనియర్ నాయకుడు చందుపట్ల రమణారెడ్డి, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి లు అన్నారు. పట్టణంలోని భవాని కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో కార్తిక మాసాన్ని పురస్కరించుకొని గురువారం రమణారెడ్డి రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న వారికి అన్నదానం ఒక పవిత్రమైన అర్పణగా భావించడం భారతదేశంలో కొన్ని వేల సంవత్సరాలుగా ఉన్న ఒక గొప్ప సంస్కృతి అన్నారు. అన్ని దానాలోకెలా అన్నదానం మిన్న అని అన్నారు. ఉత్సవ కమిటీ ఈ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కోమాళ్ళపల్లి నాగభూషణ శర్మ సంపత్ కుమార్ శర్మ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బి సి ఆక్రోశ సభను విజయవంతం చేయాలి

**ధర్మసాగర్ నవంబర్ 13 (ప్రభాతవార్త):**

42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో జస్టిస్ ఈశ్వరయ్య చీఫ్ జస్టిస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ చిరంజీవిలు ఐఏఎస్ రిటైర్డ్ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ బాలరాజు గౌడ్ బీసీ పొలిటికల్ ఫ్రంట్ స్టేట్ ప్రెసిడెంట్ల పిలుపు మేరకు గురువారం ధర్మసాగర్ కేంద్రంలో పత్రికా సమావేశం నిర్వహించి కామారెడ్డి బీసీ ఆక్రోష సభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ సభ్యులు మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయుటకు 9వ షెడ్యూల్లో చేర్చాలని కామారెడ్డి డిక్లరేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తేదీ15 నవంబర్ 2025 నా కామారెడ్డిలో జరగబోయే బీసీ ఆక్రోశ సభ లో హనుమకొండ జిల్లా లోని బీసీ ఎస్సీ ఎస్టి ప్రజలు విద్యావంతులు మేధావులు వివిధ సామాజిక వేదికలలో పనిచేస్తున్న నాయకులు విద్యార్థులు మహిళలు రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని 42 శాతం బీసీ రిజర్వేషన్లను విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థల ఎన్నికలలో సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకుడు రాకేష్ యాదవ్ ను పరామర్శించిన .. మాజీ స్పీకర్ మధుసూదనాచారి

ప్రభాతవార్త సుబేదారి:బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకుడు గండ్రకోట రాకేష్ యాదవ్‌ను గురువారం రోజున న్యూశాయంపేటలోని వారి స్వగృహంలో శాసనమండలి ప్రతిపక్షనేత, మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి గారు, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ గారు, గులాబీ శ్రేణులు పరామర్శించారు. ఈ సందర్భంగా రాకేష్‌కు, వారి కుటుంబసభ్యులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.సీపీని కలిసిన వినతిపత్రంఅనంతరం భారత రాష్ట్ర సమితి పార్టీ విద్యార్థి విభాగం ప్రతినిధులపై గత రెండు సంవత్సరాల కాలంలో అయిన కేసుల వివరాలను తెలుపుతూ... వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ గారిని కలిశారు. విద్యార్థులు వారిపై మోపిన అక్రమ కేసులపై విచారణ జరపాలని కోరారు. వినతిపత్రం అందజేశారు.

# వరంగల్ బస్టాండ్ లో బోటింగ్ ప్రారంభం

**రిబ్బన్ కట్ చేసి నిరసన తెలిపిన**

**జిల్లా బీజేపీ నేతలు**

**బోటింగ్ లో షికారు చేసిన**

**అధ్యక్షులు గంట రవికుమార్**



వరంగల్ సిటు నవంబర్ 13 ప్రభాతవార్త

వరంగల్ బస్టాండ్ నిర్మాణ ప్రాంతంలో నీరు నిలవడంతో ఉచిత బోటింగ్ పర్యటనను జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో ప్రారంభించి వినూత్న నిరసన చేశారు. మాజీ సీఎం కెసిఆర్, తాజా సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక మంత్రి కొండా సురేఖకు ఉచిత బోటింగ్ సౌకర్యమని ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నిరక్ష్యంతో కాకతీయుల రాజధాని ఓరుగల్లులో బస్టాండ్ లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. కాంట్రాక్టర్ల కమిషన్లపై ఉన్న శ్రద్ధ కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధి మీద లేదని ఎద్దేవ చేశారు. బస్టాండ్ నిర్మాణం పనుల్లో నిరక్ష్యం, ప్రమాద స్థాయిలో గుంతలు తీయడంతో నీళ్ల నిలిచి స్విమ్మింగ్ ఫుల్ లా మారిందని మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి మార్క్ ఈ బస్టాండ్ అని అన్నారు.




మాజీ ఎమ్మెల్యే వరంగల్ బస్టాండ్ పేరుతో నయవంచన చేస్తే ప్రస్తుత ఎమ్మెల్యే మంత్రి కొండా సురేఖ అసమర్థతతో బస్టాండ్ నిర్మాణానికి నోచుకోవడం లేదని అన్నారు. రాష్ట్ర రెండో రాజధానిగా వరంగల్‌ను తీర్చిదిద్దుతామంటూ ప్రగల్బాలు పలుకుతున్న సర్కారు కనీసం వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టడం లేదంటూ మండిపడ్డారు. కాకతీయుల ఆర్థిక రాజధానిగా పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న వరంగల్‌కు కనీసం బస్టాండ్ లేకపోవడం ఏంటని పర్యాటకులు ముక్కుమీద వేలు వేసుకుంటున్నారని వాపోయారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హృదయ్, అమృత్, స్మార్ట్ సిటీ వంటి ఎన్నో పథకాలకు భారీగా నిధులు కేటాయించి వరంగల్‌ను ప్రగతిదారిలో నడిపిస్తుంటే బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రం ఓరుగల్లు చరిత్రను భ్రష్టు పట్టిస్తున్నాయని విమర్శించారు. ఓరుగల్లు అభివృద్ధి కోసం ఉద్యమాన్ని ఉధృతం చేసి ఉమ్మడి జిల్లా మంత్రులు శాసనసభ్యుల ఇండ్లను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, ప్రదీప్ రావు, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, రాష్ట్ర నాయకులు కంభంపాటి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జలగం రంజిత్ రావు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు జిల్లా, మండల పదాధికారులు, వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఎల్.ఆర్.ఎస్ దరకాస్తులు త్వరగా మంజూరు చేయండి

**నగరంలో అనధికారిక లే ఔట్ లను గుర్తించండి**

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

వరంగల్ సిటీ నవంబర్ 13 ప్రభాతావార్త



పెండింగ్ లో ఉన్న ఎల్ ఆర్ ఎస్ దరకాస్తులను త్వరితంగా మంజూరు చేయాలని, అనధికారిక లే ఔట్ లను గుర్తించాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాలులో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పెండింగ్ లో ఉన్న ఎల్ ఆర్ ఎస్ కు చెందిన ఎల్ 1 లాగిన్ లో ఉన్న సుమారు 15 వేలు, ఎల్ 2 లాగిన్ లో 2 వేలు, దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఇరిగేషన్, రెవిన్యూ శాఖలతో లింక్ అయి ఉన్న దరఖాస్తులు కాకుండా మిగతా దరఖాస్తులు పరిష్కరించాలని అన్నారు. బల్దియాకు సంబంధించిన సుమారు 11 వేల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని నెల రోజు లోగా పరిష్కరించాలని అన్నారు. నగర పరిధిలో అనథరైజ్డ్ లే ఔట్ లను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి రవీందర్ ఏ సి పిలు ఖలీల్ రజిత ప్రశాంత్ తో పాటు టి పి ఎస్ లు టి పి బి ఓ లు చైన్ మెన్ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు కంపెనీల అనుమతి రద్దు చేయాలి

**వెల్ఫేర్ బోర్డ్ ద్వారానే కార్మికులకు సంక్షేమ**

**పథకాలు అందించాలి**

**వరంగల్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్**

వరంగల్ సిటి నవంబర్13 ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మియాపురం గోవర్ధన్ ఏఐసిటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ధూపాక రాజు ల అధ్యక్షతన జరిగిన సమావేశం కు ముఖ్య అతిథిగా బిఎన్అర్ కేఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్ పాల్గొని తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని కోరారు. జీవో నెంబర్ 12 ని సవరించి ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. సిఎస్సి హెల్త్ టెస్టుల పేరుతో ప్రభుత్వము సుమారు 500 కోట్లు దుర్వినియోగం చేసింది కార్మికులకు అవసరం లేకున్నా హెల్త్ టెస్టులు చేయించుకోకపోతే లేబర్ కార్డులు తొలగిస్తామని కార్మికులను బెదిరిస్తూ టెస్టులు చేస్తున్నారు.33 జిల్లాలలో ఏడు కేంద్రాలను ఎంపిక చేసుకొని ఏడు మంది ల్యాబ్ మేనేజర్లను పెట్టి ఈ టెస్టులు చేయిస్తున్నారు. ఒక కార్మికునికి టెస్ట్ చేస్తూ 3256 రూపాయలు సిఎస్సి సంస్థకు బోర్డు నుండి చెల్లిస్తున్నారు.అవసరం లేని టెస్టులు చేసి కార్మికుల నోట్లో మట్టి కొడుతున్నారు . కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో భవన నిర్మాణ కార్మికుల అందరిని పెద్ద ఎత్తున కూడగట్టి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ రౌండ్ టేబుల్ సమావేశంలో తీసుకున్న తక్షణ కర్తవ్యాలు 25 నవంబర్ 2005న జిల్లా కలెక్టర్ కార్యాలయము మరియు డిసియల్ ఆఫీస్ ముందు వరంగల్ జిల్లాలో భవన నిర్మాణ కార్మికులను పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి ధర్నా చేయడం జరుగుతుంది అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు



## రిజర్వేషన్లు అమలు చేసేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తాం

**- ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్‌భాస్కర్**

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 13 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ మహాత్మ జ్యోతిరావు పూలే ప్రాంగణంలో బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ ఆరేగంటి నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాలుగోరోజు ధర్మదీక్షకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయరంగాలలో 42శాతం రిజర్వేషన్ అమలయ్యేంతవరకు బీసీలు నిరంతరం ఉద్యమాలు చేయాల్సినటువంటి అవసరం ఉందన్నారు. బీసీలకు స్వాతంత్రం వచ్చి 78సంవత్సరాలు అవుతున్నప్పటికీ కూడా బీసీలకు రిజర్వేషన్లు అమలు కాకపోవడంవల్ల తీవ్రమైననష్టం కలిగిందని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా కేంద్రంలో అధికారపార్టీ అయినటువంటి కేంద్రప్రభుత్వం పైన ఒత్తిడిని పెంచి అఖిలపక్షం ఏర్పాటు చేసి ఉద్యమాన్ని చేస్తే తప్ప ఇది సహకారం కాదని బీసీ సంఘాల నాయకులను, బిసి రాజకీయ నాయకులను అందరిని కూడా అఖిలపక్షంలో భాగస్వామ్యం చేసి రాజకీయాల కతీతంగా పార్టీలకతీతంగా పోరాటంచేసి కేంద్ర ప్రభుత్వం పైన పెద్దఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడితేనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు సహకారం అవుతుందని ఆ సహకారం కావాలని ముందుగా కోరుకున్న వ్యక్తుల్లో నేను మొదటివాడన్నారు. బీసీ లందరూ ఒక్కతాటిపై ఉంది బీసీ ఉద్యమాన్ని ఉధృతంచేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలువంచి బీసీ రిజర్వేషన్లు విద్యాఉద్యోగ రాజకీయ రంగంలో అమలయ్యే విధంగా పోరాటాలు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజ్ పటేల్, తిరుపతి, అజయ్ సింగ్, సుమన్ రాజ్, అన్వేష్, రవితేజ, రాజశేఖర్, బోస్కొ నాగరాజు, సాయికృష్ణ, రాజేష్ బిఆర్ఎస్వి నాయకులు శరత్‌గౌడ్, రాజేష్, ప్రశాంత్, వీరస్వామి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సహస్ర ఫార్మసుటికల్ సైన్స్ కళాశాలలో ఓరియంటేషన్ ప్రోగ్రాం

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 13 ప్రభాతవార్త :

సహస్ర ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేయూ ఫార్మసీ కళాశాలడీన్ ఆచార్య గాదె సమ్మయ్య హాజరై కొత్తగా చేరిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపి ప్రసంగించారు. ఫార్మసి పూర్తిచేసిన విద్యార్థిని విద్యార్థులకు క్లినికల్ రీసెర్చ్ ఆర్గనైజేషన్, రెగ్యులేటర్ అఫైర్స్, క్వాలిటీ అష్యూరెన్స్, సాస్, మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్ అండ్ డి, ఫార్మసిస్ట్‌గా డ్రగ్ఇన్స్పెక్టర్, అనలిస్టు, పాలిటెక్నిక్ లెక్చరర్ మంచిఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. ఫార్మసీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, విద్యార్థిని విద్యార్థులు డాక్టర్కు, పేషెంట్లకు, నర్సులకు, శానిటేషన్కు వారధిగా పనిచేస్తారని, క్లినికల్ ఫార్మసిస్ట్ సేవలు భారతదేశానికి అవసరమని తెలిపారు. విద్యార్థులు మానసిక ఒత్తిళ్లకు గురికాకుండా క్రమశిక్షణతో శ్రద్ధగా చదువుకొని తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని చెప్పారు. ఈ ఓరియెంటేషన్ ప్రోగ్రాంలో డాక్టర్ ధీరజ్, గన్ను ప్రవీణ్‌కుమార్ డాక్టర్ సూత్రం శ్రీనివాస్, డాక్టర్ మోనిక, డాక్టర్ సుష్మ, డాక్టర్ మనోజ్, డాక్టర్ కల్పన, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆరోగ్య పరిరక్షణే ప్రధానం

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

అన్నింటి కన్నా ముందు ఆరోగ్య పరిరక్షణ అనేది చాలా ముఖ్యమైనదని, కానీ ఎవరికివారు వారివారి దైనందిక కార్యకలాపాలలో బిజీగా ఉండడంవల్ల కొంతమేర ఆరోగ్యంపై దృష్టిపెట్టడానికి సమయం ఉండదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కలెక్టరెట్ ఉద్యోగులకు, మీడియా వారికి కలెక్టరెట్‌లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపుకి విశేష ఆదరణ లభించింది. ఈ కార్యక్రమాన్ని స్వయంగా కలెక్టర్ పర్యవేక్షణ చేయడంతో పాటు తాను కూడా రక్త పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఎన్నిరకాల వైద్య సేవలను అందిస్తున్నారని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నింటికన్నా ముందు ఆరోగ్య పరిరక్షణ అనేది చాలా ముఖ్యమైనదని, కానీ ఎవరికివారు వారి వారి దైనందిక కార్యకలాపాలలో బిజీగా ఉండడం వలన కొంత మేరకు ఆరోగ్యంపైన దృష్టి పెట్టడానికి సమయం ఉండదన్నారు. ఈ క్రమంలో ఉద్యోగులకు, మీడియా వారికి ఒక స్పెషల్‌డ్రైవ్‌గా ఈ మెడికల్ క్యాంపుని ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిద్వారా ఒకేచోట అన్నిరకాల వైద్యసేవలు పొందుతారన్నారు. ఉద్యోగుల సేవలను పొందడంతోపాటు వారిఆరోగ్యం కూడా ప్రధానమైనదేనని భావించి ఈ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసిన కలెక్టర్‌కి ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్యాంపులో మొత్తం 242మంది జనరల్ ఫిజిషియన్, గైనేకలజీ, చర్మ, గ్యాస్ట్రిక్, ఆర్థోపెడిక్, ఈఎన్‌టీ, కంటి మొదలగు సమస్యలపై కన్సల్టేషన్స్ చేయించుకోవడం జరిగింది. వీరందరికి మొత్తం 755 వివిధ రకాల పరీక్షలు( బీపీ, షుగర్, లివర్ ఫంక్షన్, కిడ్నీఫంక్షన్, కంటి, ఆర్థో, ఈఎన్‌టీ మొదలగు) నిర్వహించారు. ఈ కార్యక్రమలో డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ కె.మల్లిఖార్జునరావు, ప్రోగ్రాం అధికారులు, ఐడీఓసీ అధికారులు, ఉద్యోగులు, వన్ మేడి హబ్ సిబ్బంది, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆయిల్‌ఫామ్ సాగుపై క్షేత్రస్థాయిలో అధికారులు కృషిచేయాలి

### - రైతులకు అవగాహన కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, నవంబరు 13 ప్రభాతవార్త :*

ప్రభుత్వం ఆయిల్‌ఫామ్ సాగు విస్తరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో జిల్లాలో ఆయిల్‌ఫామ్ సాగుఅయ్యేలా క్షేత్రస్థాయిలో అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. ఆయిల్‌ఫామ్ పంట విస్తరణపైన ఉద్యన, వ్యవసాయ, సహకారశాఖ అధికారులతో కలెక్టర్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ3500మొక్కల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 1200మొక్కలకు మంజూరు పూర్తి అయ్యిందన్నారు. అతి తొందరగా పురోగతి కనపడాలని, ప్రతి పిఎసిఎస్ నుండి 5మంది రైతులను ఆయిల్‌ఫామ్ సాగుకు గుర్తించాలన్నారు. ప్రతి పిఎసిఎస్‌కు 100ఎకరాల లక్ష్యమని, పిఎసిఎస్ వారు ప్రతీగ్రామంలో వడ్లకొనుగోలు కేంద్రాలవద్ద రైతులకు ఆయిల్‌ఫామ్ పంట గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ ఏఈఓ 50ఎకరాలు లక్ష్యంగా గ్రామంలో ఉన్న పెద్ద రైతులను గుర్తించాలన్నారు. దేవాదాయ రిజర్వాయర్ కింద ఉన్న రైతులను ఆయిల్‌పామ్ సాగుకు గుర్తించాలన్నారు. ప్రతి పిఎసిఎస్ ప్రెసిడెంట్, సిఇఓకి 5ఎకరాల టార్గెట్ జిల్లాలో ఆయిల్‌ఫామ్ సాగును పెంచేందుకు ప్రతి 15రోజులకి సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో పండించిన ఆయిల్‌ఫామ్ గెలలు అక్టోబర్ నెల నుంచి సిద్దిపేట జిల్లా నర్మెట ఫ్యాక్టరీకి తరలించడం జరగుతుందని, ఇప్పటికే జిల్లాలో 3కలెక్షన్ సెంటర్‌లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 63మంది రైతులకు సంబందించి 362ఎకరాలు 715టన్నులు గెలలు దిగుబడి వచ్చిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి అంబికాసోని, జిల్లా కోఆపరేటివ్ శాఖ అధికారి కోదండరాములు, జిల్లా ఉద్యనవనశాఖ అధికారి శ్రీధర్ , ఆయిల్ ఫెడ్ జిల్లా ఇన్చార్జి శంకర్ తదితరులు పాల్గొన్నారు.







## విద్యార్థులు యాంటీ ర్యాగింగ్-డ్రగ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

### - డీసీపీ బి.రాజమహేంద్రనాయక్

*జనగామ టౌన్, నవంబరు 13 ప్రభాతవార్త :*

విద్యార్థులు ర్యాగింగ్, మత్తుపదార్థాలపై అవగాహన కలిగి ఉండాలని వెస్ట్‌జోన్ డీసీపీ బి.రాజమహేంద్రనాయక్ అన్నారు. గురువారం జనగామ జిల్లాకేంద్రంలోని మెడికల్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులకు ర్యాగింగ్, మత్తుపదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా సురక్షితమైన ఆరోగ్యకరమైన క్యాంపస్ వాతావరణాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో డీసీపీ రాజమహేంద్రనాయక్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు పరస్పరం గౌరవం, క్రమశిక్షణ పాటించాలని, అదేవిధంగా మత్తుపదార్థాలకు దూరంగా ఉండడం ఎంతముఖ్యమో విద్యార్థులకు వివరించారు. ర్యాగింగ్ వంటి సంఘటనలకు వ్యతిరేకంగా నిలబడి వాటిని వెంటనే నివేదించామని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీఐ సత్యనారాయణరెడ్డి, ఎస్ఐ చెన్నకేశవులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఎంపీవోపై అధికారుల విచారణ..

*బచ్చన్నపేట, నవంబరు 13 ప్రభాతవార్త :*

ఎంపివో వెంకట మల్లికార్జున్ పంచాయతీ కార్యదర్శులవద్ద అక్రమంగా వసూళ్లు చేస్తు మానసికంగా హింస్తున్నాడని గ్రీవెన్స్‌లో బచ్చన్నపేట మండలం వివిధ గ్రామాల పంచాయతీకి కార్యదర్శులు చేసిన ఫిర్యాదు మేరకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డిపివో నవీన్, ఎంపిడివో మమతబాయి బచ్చన్నపేట మండలం మండల ప్రజాపరిషత్తు కార్యలయంలో ఎంపివో వెంకటమల్లికార్జున్, ఎంపివో డ్రైవర్‌ను, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శును విడివిడిగా విచారణ నిర్వహించి నివేదకను ఉన్నతాధికారులకు సమర్పించినట్లు తెలిపారు.




## జనగామ వార్త



## స్లాట్‌బుకింగ్ చేసుకున్న దివ్యాంగులు సదరం క్యాంప్‌కు హాజరుకావాలి

*జనగామ టౌన్, నవంబరు 13 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలోని వివిధ రకాల వికలాంగులు కొత్తవారు, రెన్యూవల్ వారు మీసేవలో యూడిఐడి వెబ్సైట్‌లో స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు రశీదులో ఉన్న ఫోన్ నెంబర్‌కు మెసేజ్ వచ్చిన తేదీలలో జనగామ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన సదరం శిబిరానికి హాజరుకావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి వసంత కోరారు. ఈనెల 14వ తేదీ నుండి కొనసాగే ఈ శిబిరం14, 17, 19, 20, 21, 25, 26, 27, 28వ తేదీలలో ఆర్థో, దృష్టి, వినికిడి లోపం, మానసిక, తలసేమియా, క్రానిక్ న్యూరాలజీ, సంబంధిత వికలాంగులకు డాక్టర్‌లచే క్యాంపులు నిర్వహించ బడుతుందన్నారు. కొత్తవి 395ఉండగా, రెన్యూవల్ 60ఉన్నాయని మొత్తంగా 455మందికి అవకాశం ఉన్నదన్నారు. యుడిఐడి సదరంస్లాట్ బుకింగ్‌కు మీ సేవలో రూ. 35లు మాత్రమే చెల్లించాలని, సదరం సర్టిఫికెట్‌లో 40శాతం కన్నా తక్కువగా ఉండి రిజెక్ట్ అయిన వికలాంగులు మీ సేవలో యుడిఐడి వెబ్సైట్లో కొత్తగా నమోదు చేసుకునే అవకాశం ఉన్నదన్నారు. ఫోన్‌కు మెసేజ్ వచ్చినవారు డాక్టర్ రిపోర్టులతో ఆధార్‌కార్డు ఫోటో మీసేవ రసీదుతో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన శిబిరానికి హాజరు కాగలరని తెలియజేశారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్ 8008202287 ను సంప్రదించాలన్నారు.

## ప్రశాంత్‌రెడ్డి రైతులను ఆదుకోవడం నేర్చుకో..!

*బచ్చన్నపేట, నవంబరు 13 ప్రభాతవార్త :*

కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవడం నేర్చుకో అని బీఆర్ఎస్ నాయకుడు ఇమ్మడి జితేందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతనెల చివరినుండి ఈ నెల మొదలుకొని రెండు తుఫానులవల్ల జనగామ నియోజకవర్గంలో రైతులు చాలావరకు నష్టంవాటిల్లి దిగాలుగా ఉంటే వాళ్ల



వద్దకు వెళ్లి పరామర్శించకుండా అంతేకాకుండా ప్రభుత్వ నుండి రైతులకు ఆర్థికసాయం అందేవిధంగా చూడాల్సిన అధికార పార్టీలో ఉన్న కాంగ్రెస్‌లీడర్ కొమ్మూరీ ప్రశాంత్‌రెడ్డి నిన్న తన పుట్టినరోజు సందర్భంగా బచ్చన్నపేట మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి జనగామ నియోజకవర్గంలో తుఫాను వలన నష్టపోయిన రైతులు కనబడడం లేదా, వారిని ఆదుకోవాలనే సోయికూడా లేదా అని ఎద్దేవ చేశారు. నీ పుట్టినరోజు సందర్భంగా ఆర్భాటం చేయడం దేనికి అదే ఆర్భాటం రైతులను ఆదుకోవడంలో చూపించు అన్నారు. జనగామ నియోజవర్గంలో ఏ రైతునన్నా ఆదుకున్న దాఖలాలు ఉన్నాయా అని అన్నారు. కొనుగోలు కేంద్రలలో అకాలవర్షాల వలన వరిధాన్యం తడిచి కన్నీటి పర్యంఅయితే కనీసం రైతుల కన్నీటి తుడవడాని వెళ్ళి పరామర్శించి ప్రభుత్వం నుండి అనుకోవాలి అని చెప్పావా ఇంతవరకు... మీ పుట్టిన రోజు సంబరాలు ఎందుకు అని ప్రశ్నించారు.

## దొంగతనంగా వరికోసిన వారిపై చర్యలు తీసుకోవాలి

*బచ్చన్నపేట, నవంబరు 13 ప్రభాతవార్త :*

అర్ధరాత్రి దొంగతనంగా వరికోసిన వారిపై చర్యలు తీసుకోవాలని గంగాపురం కౌలురైతు బంగారం చిరంజీవి ఆరోపించారు. ఈ సందర్భంగా బాధితుడు బంగారం చిరంజీవి మాట్లాడుతూ గంగపురం గ్రామంలోని శివారులో రెండు ఎకరాలు తీసుకొని గతమూడు సంవత్సరాలుగా సేద్యం చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో బుధవారం అర్ధరాత్రి ఓవ్యక్తి దౌర్జన్యంగా దొంగతనంగా ఎవరూలేని సమయంలో తాను ఆరునెలలు కష్టపడి పండించిన వరిరెండు ఎకరాల పంటను హార్వెస్టర్ సాయంతో కోసుకొని పోయాడు. ఇలాంటి వారిపై పోలీస్‌శాఖ వారు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల ఉన్నతాధికారుల దగ్గరికి వెళ్లి ఫిర్యాదుచేసి తమకు న్యాయంజరిగే వరకు పోరాడుతామని వారు తెలిపారు.

# హక్కుల సాధన కోసం రజకులంతా ఉద్యమించాలి

## -రాష్ట్ర అధ్యక్షులు బొడ్డుపెల్లి కృష్ణ

**నర్సంపేట, నవంబర్ 13, ప్రభాతవార్త**

తమ సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు రజకులంతా రాజకీయాలు పక్కనపెట్టి ఐక్యంగా ఉద్యమించాలని రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. గురువారం నర్సంపేట మేరు భవన్‌లో జరిగిన నియోజకవర్గ కార్యవర్గ సమావేశంలో బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి చింతకింది కుమారస్వామితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న బొడ్డుపెల్లి కృష్ణ మాట్లాడుతూ రజక వృత్తి దెబ్బతీసే విధంగా అగ్రకులాల వారే డ్రైక్లిన్ షాపులు పెడుతూ అదే షాపుల్లో కూలీలుగా చేర్చుకొని రజకుల బతుకుల్లో మట్టిగొడుతున్నారనీ అన్నారు. బీసీలైన రజకులు బీసీలతో పాటు కలిసి అగ్రకులాలకు ఓటు వేసిన ఫలితంగా అగ్రకులాల నేతలు అధికారంలో ఉండి చేతివృత్తులను నాశనం చేస్తూ కార్పొరేటీకరణను ప్రోత్సహిస్తున్నారన్నారు. పేదలకు విద్య వైద్యం ఉద్యోగాలు అందకుండా మొత్తం ప్రైవేటీకరణ చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో రజకులంతా నియోజకవర్గంలో ఏకతాటిపై వచ్చి అగ్రకుల ఆధిపత్యాన్ని ఓడించాలన్నారు.



రజకులకు ఉన్న సమస్యలను పరిష్కరించడానికి నియోజకవర్గం ఎమ్మెల్యేకి మెమోరాండం ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో కుమారస్వామి మాట్లాడుతూ కామారెడ్డి బీసి డిక్లరేషన్ బీసీలకు, చేతివృత్తిదారులకు, 42 శాతం రిజర్వేషన్లతో పాటు, వృత్తి బజార్లు ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు ఈ హామీను నిలబెట్టుకోవడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమవుతుంది అన్నారు, బీసీ రిజర్వేషన్లను అమలు చేయడానికి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రధానమంత్రి మోడీపై ఒత్తిడి పెంచి స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యా ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు సాధించకుండా సమస్యను పక్కదారి పట్టించే విధంగా కోర్టుల చుట్టూ తిరగడం బీసీలను రిజర్వేషన్లు అనుభవించకుండా చేసే కుట్రలో భాగమే అన్నారు, రిజర్వేషన్ల కోసం బీసీల హక్కుల కోసం బీసీ హక్కుల సాధన సమితి సమగ్రమైన విధానంతో వ్యవహరిస్తుంది అన్నారు. మిగతా సంఘాల లాగా అధికార పార్టీలకు వంతపడే సంఘం తమది కాదని అన్నారు. బీసీల సమస్యలపై రిజర్వేషన్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలకు మెమొరండములు ఇవ్వాలని నవంబర్ 28న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసన దీక్షను చేపట్టాలని నిర్ణయించామన్నారు. ఈ సమావేశానికి హాజరైన ప్రతి ఒక్క నాయకుడు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఇల్లందుల సాంబయ్య, రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రజక వృత్తిదారుల సమాఖ్య ,ఆరెల్లి ప్రభాకర, బొడ్డుపల్లి సాయిలు,కొల్లూరి లక్ష్మి ్మ నారాయణ, రాయరాకుల శ్రీనివాస్, గుడికందుల సదయ్య, పైళ్ల యాదగిరి, మునుకుంట్ల రమేష్,బర్ల యాకయ్య, కొల్లూరు శ్రీహరి, భోగి సాంబయ్య, ఉప్పుల వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలి

**నర్సంపేట, నవంబర్ 13, ప్రభాతవార్త**

బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్లో ఆమోదించి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని బీసీ జేఏసీ చైర్మన్ ద్యాగల శ్రీనివాస్, బీసీ సీనియర్ నాయకులు కుసుమ భద్రయ్య, విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ డా.జగదీశ్వర్ అన్నారు. గురువారం నర్సంపేట పట్టణంలో అమరుల స్థూపం ఎదురుగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ధర్మ పోరాట దీక్షలో వారు మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు రాజ్యాంగ సవరణ చేసి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలే బాధ్యత వహించి అఖిలపక్షాలను ఢిల్లీకి తీసుకెళ్లి బీసీ



బిల్లును ఆమెనింపజేసి బీసీలకు రీజనల్ కల్పించాలని, వ్యక్తులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కేంద్ర కేంద్ర ప్రభుత్వం బీసీలకు అనుకూలంగా ఉంటుందో లేక బీసీ ద్రోహులుగా ఉంటుందో కేంద్రం పైనే ఆధారపడి ఉంటుందన్నారు. బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపులో అష్టాంగ ఆందోళనకు బీసీ సమాజం సహచర సామాజిక కులాలు స్పందించి ఉద్యమంలో భాగస్వాములు కావాలన్నారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దీక్షలో అన్ని పార్టీలు బీసీ కుల సంఘాలు బీసీ జేఏసీ నాయకులు బీసీ సంక్షేమ సంఘం నాయకులు విద్యార్థి సంఘాలు కార్మిక సంఘాలు పాల్గొన్నాయి.

# పంట నష్ట పరిహార సర్వే సమయాన్ని పొడిగించాలి

**ఖానాపురం, నవంబర్ 13, ప్రభాతవార్త**

మొంథా తుఫాను ప్రభావంతో నర్సంపేట నియోజకవర్గ రైతులు తీవ్రంగా నష్టపోయారని పంట నష్ట సర్వే సమయం పూర్తయిందని అధికారులు తెలుపడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని కలెక్టర్ స్పందించి పంట నష్టం సర్వే గడువును పెంచాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు పెట్టుబడులు పూర్తయ్యాక పంట చేతికి వచ్చే సమయంలో తుఫాను ప్రభావంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని వారికి నష్టపరిహారం అందించకుండా వ్యవసాయ శాఖ అధికారులు తప్పుడు లెక్కలతో నివేదికలు పంపారని అన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు పంట నష్టపరిహారం అందించకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టి ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చేస్తామని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకుల చెప్పుచేతల్లో నడుస్తున్నారని ఇది



వారికి మంచిది కాదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటనలో ఒక్క రైతును కూడా పరామర్శించలేదని ముఖ్యమంత్రి పర్యటనతో ఎవరికి ఒరిగిందేమి లేదని అన్నారు. కొందరు కాంగ్రెస్ నాయకులు పార్టీ మారితేనే పంట నష్టం ఇప్పిస్తామని చిల్లర మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించామని అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో దాదాపుగా 50వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లితే వ్యవసాయ శాఖాధికారులు కేవలం పదివేల ఎకరాల్లోనే నష్టం జరిగిందని నివేదికలు పంపడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం యూరియా సమయానికి అందక దిగుబడులు సరిగా రావని ఆందోళన చెందుతున్న రైతులపై తుఫాను ప్రభావం మూలిగే నక్కపై ముంజకాయ పడ్డట్లు ఉందన్నారు. కలెక్టర్ స్పందించి ఏకపక్షంగా సాగుతున్న సర్వేలను రద్దు చేసి గ్రామ సభల ద్వారా సర్వేలను చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులు లేని సంఘాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కొనుగోలు కేంద్రాలు ఇచ్చి తరుగుల పేరుతో రైతులను దోచుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, నర్సంపేట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, నాయకులు గుగులోతు లక్ష్మణ్, తిరుపతిరెడ్డి, వల్లెపు శ్రీను, మాజీ సర్పంచ్‌లు పద్మ వెంకన్న, ప్రవీణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.




# యువజన ఉత్సవాల్లో ప్రతిభ కనబర్చిన బాలాజీ విద్యార్థులు

**నర్సంపేట, నవంబర్ 13, ప్రభాతవార్త**



వరంగల్ జిల్లా యువజన శాఖ ఆధ్వర్యంలో బుధవారం వరంగల్‌లోని పోతన ఆడిటోరియంలో జరిగిన యువజన ఉత్సవాలలో బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీలు అత్యంత ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మోర్తాల రాంరాజు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్తినీలు చదువుతో పాటు క్రీడా, సాంస్కృతిక రంగాల్లో కూడా రాణించాలని అన్నారు. జీ.భవ్యశ్రీ ఉపన్యాసం, వై.మౌనిక పద్యరచన, ఎస్‌కే.రేష్మా వ్యాసరచన, ఎన్.సుమద్రాయింగ్ పోటీలలో అందరు ద్వితీయ బహుమతులు సాధించారు. విజేతలకు జిల్లా యువజన అధికారి అనిల్‌కుమార్, జాతీయ జానపద కళాకారుడు కర్ణాకర్ బహుమతులు అందజేశారు. ఈ అభినందన సభలో ప్రిన్సిపాల్‌తో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, అధ్యాపకులు రవీందర్, మధు, సురేష్, రాజ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్‌తో పాటు విద్యార్థినీలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**చెన్నారావుపేట, నవంబర్ 13, ప్రభాతవార్త**



మండలంలోని పలు గ్రామాల్లో బాదిత కుటుంబాలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గురువారం పరామర్శించారు. లింగాపురం గ్రామ మాజీ ఎంపిటిసి పసునూటి రమేష్ తల్లి అలాగే చిన్నగురిజాల గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త పుప్పాల మధుతండ్రి పుప్పాల బస్వరాజ్యం ఇటీవలే మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గ్రామాలకు చేరుకొని మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు భానోత్ గణేష్, నామిఓడ్ల సురేష్, మాజీ సర్పంచ్ గడ్డం రాజు,గ్రామ పార్టీ అధ్యక్షులు వేములపల్లి కుమారస్వామి, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకరలింగం, అజ్మీర రాములు తిక్క హరీష్, శంకర్. బొల్ల బకీయ్య, వేములపల్లి దేవేందర్, కార్యకర్తలు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నేడు పట్టుబడిన వాహనాలకు వేళం

**నర్సంపేట, నవంబర్ 13, ప్రభాతవార్త**

వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు నేడు వేళం పాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ పీ.నరేష్‌రెడ్డి తెలిపారు. పట్టణంలో జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి వరంగల్ రూరల్ అరుణ్ కుమార్‌ఆదేశాల మేరకు ఎఈఎస్ మురళిధర్ సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేటలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనముల బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు, ఈ వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేటలో ఉదయం 9 గంటలకు హాజరు కావలని వారు పేర్కొన్నారు.

# సింగరేణిలో బొగ్గు నాణ్యతా వారోత్సవాలు

భూపాలపల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త

బొగ్గు నాణ్యతా వారోత్సవాల సందర్భంగా జిఎం కార్యాలయం నందు గురువారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వారు నాణ్యతకు సంబంధించిన జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ....సింగరేణి సంస్థ 135 సంవత్సరాలుగా దేశ విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు నాణ్యమైన బొగ్గు సరఫరా చేస్తూ అగ్రగామిగా ఉందని, ప్రస్తుత పోటీ మార్కెట్లో విద్యుత్ సంస్థల పురోగతి సింగరేణి సరఫరా చేసే బొగ్గు నాణ్యతపై ఆధారపడి ఉందని తెలిపారు."వినియోగదారుడి మనుగడపైనే మన మనుగడ ఆధారపడి ఉంది" అనే సూత్రంతో ప్రతి సింగరేణీయుడు నాణ్యత



పెంపుదలలో కృషి చేయాలి అని సూచించారు. ఇతర ప్రైవేట్ కంపెనీలు తక్కువ ధరలకు బొగ్గు విక్రయిస్తున్న నేపథ్యంలో, సింగరేణి తన బొగ్గు నాణ్యత ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని, నాణ్యమైన బొగ్గు సరఫరా ద్వారా వినియోగదారుల విశ్వాసం పెరగడంతో పాటు తక్కువ ధరకే విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని అన్నారు.కోయగూడెం ఓసి 2, పీకే ఓసి4 ప్రాజెక్టులలో ఆధునిక సర్ఫేస్ మెనర్లతో బొగ్గు నాణ్యతను పెంచు తున్నామని తెలిపారు .నాణ్యతే మన లక్ష్యం – మన బాధ్యత అనే నినాదంతో ప్రతి ఉద్యోగి కట్టుబడి పనిచేయాలని జీఎం పిలుపునిచ్చారు. అలాగే కేటీకే ఓసి 2 లో జరిగిన బొగ్గు నాణ్యత వారోత్సవాల్లో కూడా జనరల్ మేనేజర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం ఎస్. కవీంద్ర, క్వాలిటీ ఇన్‌చార్జ బి.కృష్ణ ప్రసాద్, ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.శ్యామ్ సుందర్ , మేనేజర్ బి.రామకంత్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు ఎవరిచ్చే బిక్ష కాదు ఇది మా హక్కు

**బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ పైడిపల్లి రమేష్**

భూపాలపల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త

రిజర్వేషన్లు ఎవరిచ్చే బిక్ష కాదు ఇది మా హక్కు అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బీసీల ధర్మ పోరాట దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ విద్యా, ఉద్యోగ , రాజకీయ రంగాల్లో కల్పించాలని ఒకరోజు దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ చైర్మన్ పైడిపల్లి రమేష్ మాట్లాడుతూ.. దేశ జనాభాలో మెజారిటీ అయిన బీసీలు ప్రతి రంగంలోనూ వెనుకబడినారు. రాజకీయ, ఆర్థిక, విద్యా ,ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఎక్కడ కూడా వారికి జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం లేదు. రాజకీయంగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు లేవు ,అందువల్ల చట్టసభలలో వారి ఉనికి నామ మాత్రమే. ఉద్యోగాలు విద్యా రంగాల్లో కూడా రిజర్వేషన్లు పూర్తిగా అమలు కావడం లేదు. బీసీలకు రిజర్వేషన్ సాధించాలంటే అన్ని రాజకీయ పార్టీలు, బీసీ ఎస్సీ ఎస్టీలు ఐక్యంగా పోరాడవలసిన ఆవశ్యకత ఏర్పడిందని రానున్న



రోజుల్లో బీసీ ఉద్యమాన్ని గ్రామ గ్రామాన బలోపేతం చేస్తూ రిజర్వేషన్లు సాధించేంతవరకు ముక్క వోని దీక్షతో అందరూ కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. బీసీల కోసం ఎవరు మద్దతిచ్చిన వారి మద్దతు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ పరిస్థితుల్లో బీసీ సమాజం మా వాటా మాకు కావాలి మా అధికారం మాకు కావాలి అనే నినాదంతో మేల్కొని తమ న్యాయబద్ధమైన హక్కుల కోసం యుద్ధం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడినవి. 42శాతం రిజర్వేషన్ ను భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలననీ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుతానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ తో పాటు బీసీ జేఏసీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటి కో కన్వీనర్లు బర్ల గట్టయ్య పటేల్,గుమ్మడి ప్రదీప్ పటేల్, అమృత అశోక్ కురుమ, ఆర్డినేటర్ శేఖర్ నాని, బీసీ జేఏసీ మహిళా చైర్మెన్ మేకల రజిత, జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు తాటికంటి రవి కుమార్, బీసీ అజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్, గౌడ సంఘం జిల్లా నాయకులు తాటి అశోక్ గౌడ్, ముంజల రవీందర్ గౌడ్, బీసీ సంఘాల నాయకులు నారగోని ఎల్లస్వామి, ఎంజల రమేష్, బాలాగోని రమేష్,బీసీ దీక్షకు మద్దతుగా బీసీ ఎస్సీ ఎస్టీ జిల్లా కో ఆర్డినేటర్ కొత్తూరి రవీందర్, బీసీ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు కొటం రవి పటేల్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి ముద్దమల్ల భార్గవ్ ,బీజేపీ రాష్ట్ర నాయకులు దొంగల రాజేందర్, బీజేపీ పట్టణ అధ్యక్షులు గీసా సంపత్ తెలిపారు. జేఏసీ యూత్ నాయకులు పూర్ణ యాదవ్, రేగళ్ల వంశీ, కాల్లోజు దిలీప్, గుజ్జెటి రమేష్ పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**ప్రైవేటు వ్యక్తులు, దళారులకు**

**అమ్ముకొని మోసపోవద్దు**

**కపాస్ కిసాన్ యాప్ ద్వారా**

**రైతులు స్లాట్ బుకింగ్ చేసుకుని**

**పత్తి తీసుకురావాలి**

**సీసీఐ పత్తి కొనుగోళ్లను**

**ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర**

భూపాలపల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటను సీసీఐ కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర పొందాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ




రావు అన్నారు. గురువారం భూపాలపల్లి మంజూరు నగర్ లోని యం ఎస్ ఆర్ కాటన్ ఇండస్ట్రీస్ లో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని, మద్దతు ధరను పొందాలని అన్నారు. 8 నుండి 12 శాతం వరకు తేమ శాతం ఉండడం వలన రైతులు నష్టపోతున్నారని 20 శాతం తేమ ఉండే విధంగా కొనుగోలు చేయాలన్నారు. ప్రతి ఎకరాకి 7 క్వింటాళ్లు కొనుగోలు చేయాలనే నిబంధన కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసి, 12 క్వింటాలు కొనుగోలు చేసేలా రైతులకు సహకరించాలన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు స్లాట్ బుకింగ్ చేసుకుని పత్తిని తీసుకురావాలని సూచించారు. అంతకుముందు వివిధ పంటలకు సంబంధించిన కనీస మద్దతు ధర పోస్టర్ ను ఎమ్మెల్యేలు, అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, రైతులు ఉన్నారు.

## జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# క్యాడర్ స్కీం అమలు చేయాలి

భూపాలపల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త



సింగరేణిలోని పారామెడికల్ స్టాఫ్ కు క్యాడర్ స్కీమ్ అమలు చేయాలని పారామెడికల్ ఉద్యోగులు గురువారం భూపాలపల్లి ఏరియా డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ కు వినతి పత్రం అందజేశారు సింగరేణిలోని పారామెడికల్ స్టాఫ్, ల్యాబ్, ఎక్స్ రే, ఫార్మసిస్ట్, ఫిజియోథెరపిస్ట్, డైటీషియన్, రిసెప్షనిస్ట్ లకు కేడర్ స్కీమును ఎగ్జిక్యూటివ్ క్యాడర్ వరకు ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. తమ వినతి పత్రాన్ని చీఫ్ మెడికల్ సూపరిండెంట్ కు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్, ప్రవీణ్ ,పర్వేజ్ ఖాన్, కృష్ణవేణి, నాగేంద్ర, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

చిట్యాల, నవంబర్ 13 ప్రభాతవార్త :

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు, మధ్యతరగతి కుటుంబాలకు వరమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు గురువారం రైతు వేదికలో చిట్యాల, టేకుమట్ల మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ప్రధానంగా విద్య ,వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. రూ 5 లక్షల ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ 10 లక్షల వరకు పెంచి నిరుపేదలను, రోగులను ఆదుకుంటున్నట్లు చెప్పారు. ఆరోగ్యశ్రీ ద్వారా నయం కానీ అనారోగ్యవంతుల కోసం నిమ్స్ ఆస్పత్రి నుండి రోగికి అయ్యే ఖర్చుల వివరాలను ఎస్టిమేట్ చేసి తీసుకు వస్తే రూ 20 లక్షల వరకు ఎన్ఓసీలను అందిస్తానని స్పష్టం చేశారు. వైద్యపరంగా నియోజకవర్గంలో ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి, కార్పొరేట్ స్థాయిలో వైద్యాన్ని అందించడం జరుగుతుందని పునరుద్ఘాటించారు. 60 లక్షల కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. నమోదు కాని పేర్లను రేషన్ కార్డులో చేర్చి, ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలుపరిచినట్లు పేర్కొన్నారు. అలాగే ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేసి పేదల కడుపు నింపుతున్నట్లు పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సమావేశంలో తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్, మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్య నారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, టేకుమట్ల మాజీ జెడ్పి టిసి పులి తిరుపతిరెడ్డి, జిల్లా, మండల నాయకులు చిలుకల రాజ కొము రయ్య, కిష్టయ్య, తోట గట్టయ్య, మెరుగు సంపత్, బుర్ర శ్రీనివాస్, గంగాధరి రవీందర్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



# పిఆర్‌టియు జిల్లా అధ్యక్షునిగా రాంజీనాయక్

మహబూబాబాద్ టౌన్, నవంబర్13, ప్రభాతవార్త:



పిఆర్‌టియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షునిగా బోడ రాంజీనాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పిఆర్‌టియు రాష్ట్ర అర్థిక కార్యదర్శి పులి దేవేందర్ తెలిపారు. గురువారం సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘాలు సభ్యుల హక్కుల సాధన కోసం పోరాడాలన్నారు. పిఆర్‌టియు రాష్ట్ర వ్యవస్థాపకులు పాతూరి సుధాకర్‌రెడ్డి సారధ్యంలో ఉపాధ్యాయ హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ సామాజిక స్పృహతో ముందుకు సాగుదామన్నారు. నూతన అధ్యక్షుడు బోడ రాంజీనాయక్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పిఆర్‌టియు సంఘంలో ఉంటూ ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతున్నామని అన్నారు. తన ఎన్నికకు కృషిచేసిన పులి దేవేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పాతూరి సుధాకర్‌రెడ్డి, పున్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడినడ, చంద్రయ్య, అబ్దుల్లా, పులి దేవేందర్‌ల సూచనల పాటిస్తూ ముందుకు వెళ్తానని అన్నారు.

# భూక్య భావ్‌సింగ్‌కు విప్లవ జోహార్లు

బయ్యారం, నవంబర్13, ప్రభాతవార్త:



మండలంలోని వెంకట్రాంపురం చోక్లతండాకు చెందిన సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి సీనియర్ సభ్యులు భూక్య బావ్‌సింగ్ అనారోగ్యంతో బుధవారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు స్థానిక కార్యకర్తలతో కలిసి భావ్‌సింగ్ పార్థివదేహంపై ఎర్రజెండా కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భావ్‌సింగ్ నాలుగు దశాబ్దాలుగా ఎం.ఎల్ పార్టీలో సభ్యునిగా ఉన్నాడని, అనేక ఆటుపోట్ల మధ్య ప్రజా ఉద్యమాల్లో కొనసాగాడన్నారు. పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అనేక పోరాటాల్లో ముందు వరుసలో నిలిచాడన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపు మురళి, నాయకులు వల్లాల బిక్షం, దిడ్డి చంద్రయ్య, హరిసింగ్, శివ, నరేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ

బయ్యారం, నవంబర్13, ప్రభాతవార్త:

భారత విప్లవోద్యమ నిర్మాత, ప్రతిఘటన పోరాట యోధుడు చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను ఈ నెల 19న హైద్రాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నందున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి ఊకే పద్మ, పివైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుడుం వీరభద్రంలు అన్నారు. గురువారం సంబంధిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సిపిఎం పూర్తిగా రివిజనిస్టులుగా మారడంతో తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి 1969లో ప్రతిఘటన పంథాను ఎంచుకున్నాడన్నారు. పీడిత ప్రజల విముక్తి కోసం తన జీవితాన్ని త్యాగం చేశాడన్నారు. పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



# మోడల్ సోలార్ విలేజ్ స్కీంపై అవగాహన సదస్సు

బయ్యారం, నవంబర్13, ప్రభాతవార్త:



బయ్యారం మండల పంచాయతీ కార్యాలయంలో పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన, మోడల్ సోలార్ విలేజ్ స్కీంపై ప్రత్యేక ప్రచార అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో రాజేందర్‌రెడ్డి, జిల్లా మేనేజర్ నవీన్ కుమార్‌యాదవ్, ఫీల్డ్ ఆఫీసర్ పాల్గొని ప్రజలకు ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు, లబ్ధిపొందే విధానాలు వివరించారు. జిల్లాలో ఐదు వేల గ్రామ జనాభా కలిగిన 22గ్రామాలను కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి కమిటీ మోడల్ సోలార్ విలేజ్ స్కీంలో పోటీకి ఎంపిక చేశారు. మోడల్ సోలార్ విలేజ్ స్కీంలో ఉన్న గ్రామాల్లో ఏర్పాటు చేయబడిన పునరుత్పాదక శక్తి సామర్థ్యం అంచనా వేస్తారని, గ్రామాల్లో అత్యధిక సోలార్ సామర్థ్యం ఉన్న గ్రామాన్ని జిల్లా మోడల్ సోలార్ గ్రామంగా ఎంపిక చేస్తారన్నారు. తద్వారా ఆ గ్రామానికి ఒక కోటి రూపాయలు సెంట్రల్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ద్వారా అందించబడుతుందని తెలిపారు.

# నిస్వార్థ ప్రజాసేవకు నిదర్శనం 'వేజెళ్ళ'

గార్ల, నవంబర్13, ప్రభాతవార్త:



వ్యవసాయ కూలీలు, రైతులు, బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికై తుదిశ్వాస వరకు కృషిచేసి ప్రజల నిస్వార్థ సేవకు నిలువెత్తు నిదర్శనం వేజేళ్ల సైదుల్‌రావు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండా రాజన్న, మండల కార్యదర్శి అలువాల సత్యవతిలు అన్నారు. గురువారం మండలంలోని సత్యనారాయణపురం క్రాస్‌రోడ్డులో సిపిఎం సీనియర్ నాయకులు వేజేళ్ల సైదుల్‌రావు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో వేజేళ్ల చేసిన పోరాటాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు రాజారావు, ఉపేందర్, బాబు, లోకేశ్వరరావు, లక్ష్మయ్య, నాగరాజు, మల్లయ్య, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, సాయిరాం, నాగేశ్వరరావు, పార్టీ శ్రేణులు, కార్మికులు పాల్గొన్నారు.

# వైద్యునికి ఘనంగా నివాళులు

గార్ల, నవంబర్13, ప్రభాతవార్త:

వైద్యపరంగా మండల ప్రజలకు అందించిన నాణ్యమైన వైద్యసేవలకు గుర్తింపుగా వర్తకులు, ప్రముఖులు ఘనంగా నివాళులు అర్పించారు. ఇటీవల డాక్టర్ విశ్వనాథం అనారోగ్యంతో మరణించగా గురువారం స్థానిక వర్తకసంఘం భవన్‌లో డాక్టర్ బొడ్డ విశ్వనాథం సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వైద్య పరంగా మండల ప్రజలకు చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ వారి త్యాగాలను కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల అప్పయ్య, రమేష్‌బాబు, జితేందర్ అగర్వాల్, కమల్ అగర్వాల్, వెంకటరామయ్య, ఉత్తరయ్య, స్వామి, వేణు, శ్రీనివాస్, విద్యాసాగర్, పాండురంగారావు, సతీష్, కళ్యాణ్, రమేష్, జన్నయ్య, అనంతరాములు, ఆనంద్, నర్సయ్య, రాగుర్, రవి తదితరులు పాల్గొన్నారు.






# జిల్లా ఎస్పీని కలసిన పీఆర్వో

మహబూబాబాద్ టౌన్, నవంబర్13, ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా పోలీస్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ కుశల్ హైద్రాబాద్‌లో నిర్వహించిన పోలీస్ శిక్షణ సెంటర్‌లో నిర్వహించిన మూడురోజుల శిక్షణను పూర్తిచేసుకొని గురువారం జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పి కుశల్‌ను అభినందించి సర్టిఫికేట్‌ను అందజేశారు. ప్రజా సంబంధాల్లో లోతైన అవగాహనను పెంపొందించడం పట్ల ప్రశంసించారు. పిఆర్‌వోలు ప్రజలతో సాన్నిహిత్యం పెంచే విధంగా పోలీస్ శాఖ ప్రతిష్టను బలపరిచే విధంగా ప్రధాన పాత్రదారులుగా వ్యవహరించాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న విషయాలను ప్రజాసేవలో, కమ్యూనికేషన్ వ్యవస్థలో మరింత అభివృద్ధికి వినియోగిస్తానని తెలిపారు.

# 24వ వార్డును సందర్శించిన మున్సిపల్ కమిషనర్

మహబూబాబాద్ టౌన్, నవంబర్13, ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో గురువారం మున్సిపల్ కమిషనర్ టి.రాజేశ్వర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డులోని ఆదర్శనగర్, తీగల సత్యనారాయణనగర్, ఇందిరానగర్ పలు కాలనీల్లో తిరిగి రోడ్లు, డ్రైనేజి, పారిశుద్ధ్య సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు. అదేవిధంగా యాదవనగర్ వైకుంఠ దామాన్ని సందర్శించి సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, శానిటరి ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, వార్డు ఆఫీసర్లు, వర్క్‌ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు, సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# 14నుండి20వరకు గ్రంథాలయ వారోత్సవాలు

మహబూబాబాద్ టౌన్, నవంబర్13, ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయంలో ఈ నెల 14నుండి20వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ అధికారిణి టి.శ్రీలత గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 14న వారోత్సవాల ప్రారంభ వేడుక, పిల్లల దినోత్సవం, ఉత్తమ గ్రంథ పాలకులు, పాఠకులకు సన్మానం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఓరియంటేషన్ సెషన్, కమ్యూనిటి రీడింగ్ డ్రైవ్, 17న కవి సమ్మేళనాలు, సెమినార్లు, 18న విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు, 19న రంగోలి పోటీలు, 20న జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపుతో వారోత్సవాలు ముగుస్తాయని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు పోటీలు జరిగే సమయానికి అరగంట ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు సెల్ నెం:9494921357, 9848661374 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు : డిఈఓ

నెల్లికుదురు,నవంబర్ 13,ప్రభాతవార్త

రానున్న పరీక్షలకు విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో సన్నద్ధం కావాలని జిల్లా విద్యాధికారి సిహెచ్ మదార్ గౌడ్ అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రాబోయే వార్షిక పరీక్షల నేపథ్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి సిహెచ్ మదార్ గౌడ్



హాజరై మాట్లాడుతూ, పరీక్షలంటే భయపడకుండా వాటిని ఒక సవాలుగా స్వీకరించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి, మంచి మార్కులు సాధించాలని ఆయన అన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా, ప్రతిరోజూ సమయాన్ని చక్కగా విభజించుకుని చదువుకోవాలని సలహా ఇచ్చారు. చదివిన అంశాలను తరచుగా పునశ్చరణ చేసుకోవడం వల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని, పరీక్షల్లో ఏకాగ్రత పెరుగుతుందని వివరించారు. పరీక్షల సన్నద్ధతలో పౌష్టికాహారం, తగినంత నిద్ర మరియు శారీరక వ్యాయామం చాలా ముఖ్యమని, ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై దృష్టి పెట్టగలరని తెలిపారు. సందేహాలుంటే వెంటనే అధ్యాపకులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, సానుకూల దృక్పథంతో పరీక్షలకు సిద్ధం కావాలని కోరారు. రాబోయే పరీక్షల్లో విద్యార్థులు విజయం సాధించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆరిగకూటి శ్రీనివాసరెడ్డి, అధ్యాపక బృందం శ్రీనివాస్, కవిరాజ్, రఘురాం, నాగేశ్వరరావు, శ్రీనివాస్, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, సుధాకర్, బాబు, మహేందర్, యాకన్న, సతీష్, సుభాష్ అధ్యాపకేతర బృందం ప్రదీప్, గౌరీ శంకర్, లక్ష్మణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## చద్దన్నంతో ఆరోగ్యం సాధ్యం....

### టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి...

తొర్రూరు నవంబర్ 12 ప్రభాతవా

చద్దన్నంతో ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు.పట్టణంలోని ఎస్బిఐ బ్యాంకు సమీపంలో ఏర్పాటు చేసిన మన చద్దన్నం భోజనశాలను గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....చద్దన్నం ఇప్పుడు అమెరికా రెస్టారెంట్లలోనూ దొరుకుతుందని, కర్డ్ రైస్ అంటూ అమ్మేసే ఈ చద్దన్నంతో ఎన్నో పోషకాలు శరీరానికి అందుతున్నాయన్నారు. పాత రోజుల్లో రాత్రి కాస్త అన్నం మిగిలితే చిన్నతనంలో అమ్మ కాసింత నీరు, పెరుగు, కలిపి, చిన్న ఉల్లిపాయ జోడించి ఉంచేదని,ఉదయం దానినే టిఫిన్ కింద పెట్టేవారన్నారు. వేసవిలో ఇది కడుపులో చల్లగా ఉంటుందన్నారు. ఇప్పటి రోజులో కాస్త మిగిలిన అన్నాన్ని బయట పారేసే,దోసెలు,పూరీల కోసం పరుగులు పెడుతున్నారన్నారు. రాత్రి అన్నం చలవ చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, కందాడి అచ్చిరెడ్డి,మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగ సురేందర్ రెడ్డి,ముద్దం మహబూబ్ రెడ్డి,ముద్దసాని సురేష్, కృపాకర్ రాజు, బసన బోయిన మహేష్, పాల శ్రీనివాస్,హోటల్ నిర్వాహకులు రాజు పాల్గొన్నారు.




## ఉచిత నేత్ర వైద్య శిబిరం

తొర్రూరు నవంబర్ 12 ప్రభాతవా

లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నరసయ్య ఆధ్వర్యంలో లయన్స్ చారిటబుల్ హాస్పిటల్ సుబేదారి హనుమకొండ వారి సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో లయన్ పిఆర్సి ఆరుట్ల వేణుగోపాల్ మరియు వారి వైద్య సిబ్బంది 150 మందికి ఐ స్క్రీనింగ్ నిర్వహిం చారు.



కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం ఉన్న 52 మందిని గుర్తించి వారిని హనుమకొండలోని కంటి ఆసుపత్రికి క్లబ్ యొక్క సొంత ఖర్చులతో పంపించడం జరుగుతుంది. ఈ వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు కంటి జబ్బుల గురించి అవగాహన సదస్సు నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ వైద్య శిబిరానికి వచ్చిన 150 మంది ప్రజలకు పులిహోర ప్యాకెట్లను అందించారు.ఈ కార్యక్రమంలో పిడిజి లు డాక్టర్ రాజేందర్ రెడ్డి,లయన్ తమ్మెర లక్షీ ్మనరసింహారావు, జిఎంటి కో ఆర్డినేటర్ తుమ్మాటి వెంకట్ రెడ్డి, కూల్ గ్యాట్ డాక్టర్ పి కిరణ్ కుమార్ డిస్టిక్ ఎవల్యూషన్ చైర్మన్ రేగురి వెంకన్న,రీజియన్ చైర్మన్ దామెర సరేస్, జెడ్సి చిదురాల నవీన్,పిఆర్సి లు ఆరుట్ల వేణుగోపాల్, తమ్మెర విశ్వేశ్వరరావు, డాక్టర్ యాద గిరి రెడ్డి, ఆర్ఎస్ తంగళ్ళపల్లి వెంకటేశ్వర్లు,క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్,పాస్ట్ ప్రెసిడెంట్లు మోహన్ రెడ్డి, వేణుగోపాల్,వీరభద్ర రావు,ప్రభాకర్, క్లబ్ జాయింట్ ట్రెజరర్ రమ ణారెడ్డి,క్లబ్ సభ్యులు కిన్నెర పాండు, గోపాల్,గోవింద రాజు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుకను అరికట్టాలని తాసిల్దార్ కు వినతి

నరసింహుల పేట నవంబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని ఆకేరు వాగు ప్రాంతంలో అయినా ముంగిమడుగు పకీర తండా కౌసల్యదేవిపల్లి అక్కిరాల జయపురం గ్రామాల నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుకను అరికట్టాలని గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ రమేష్ బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కిరణ్ మాట్లాడుతూ ఇందిరమ్మ పేరిట అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా ఇసుకను



తరలిస్తున్నారని వేలాది ఇసుక ట్రాక్టర్లతో రోడ్లన్నీ గుంతల ప్రమాదాలు జరుగుతున్నాయని ఇలాంటి అక్రమంగా తరలిస్తున్న ఇసుకను అరికట్టాలని వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాసరావు రవి ఉపేందర్ అరవింద్ పరుశరాములు శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## గ్రామాల్లో ఉండే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి ఎంపీడీవో అంజలి

నరసింహుల పేట నవంబర్ 13 ప్రభాత వార్త

గ్రామాలలో ఉండేటువంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎంపీడీవో అంజలి పంచాయతి కార్యదర్శులకు సూచించారు గురువారం



ఎంపీడీవో కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోను మండల పంచాయతీ కార్యదర్శులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ఉండేటువంటి సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సమస్యలు పరిష్కరించడంతోపాటు ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మద్ది వినోద్ వెంకటేశ్వర్లు సాత్విక్ సుధాకర్ ముఖేష్ భాస్కర్ మధు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా ఉద్యమకారుల ఫోరం ముఖ్య సలహాదారుడు ఫోరంసమ్మయ్య గౌడ్

నరసింహుల పేట నవంబర్ 13 ప్రభాతవార్త



ప్రభుత్వం గత ఎన్నికల మేనిఫెస్టో ఉద్యమకారులకుఇచ్చిన డిమాండ్ల పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ముఖ్య సలహాదారుడు సమ్మట సమ్మయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను డిసెంబర్ 9 లోపు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## మండివాగుకు మరమత్తులు చేపిస్తాం : ఎమ్మెల్యే మురళీనాయక్

నెల్లికుదురు,నవంబర్ 13, ప్రభాతవార్త

మండివాగు నుండి వచ్చే నీటి ఉధృతికి మండలంలోని మునోనిగలవీడు,మదనతూర్తి గ్రామాల రైతుల పంటలకు నష్టం వాటిల్లుతున్నందున మండివాగుకు మరమత్తులు చేపించి రైతులను ఆదుకుంటామని స్దానిక ఎమ్మెల్యే మురళీనాయక్ రైతులకు భరోసా కల్పించారు.గురువారం మండలంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించటానికి విచ్చేసి ఎమ్మెల్యేకు స్దానిక నాయకులు పట్నంశెట్టి నాగరాజు,కొప్పుశ్రీనులు మొండివాగు వలన రైతులకు కలిగే నష్టం పరిస్దితులను వివరించడంతో స్పందించిన ఎమ్మెల్యే హుటాహుటినా సంభందిత మొండివాగు పరిసరాలను రైతులు,నాయకులతో కలిసి పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ...మొండివాగు వలన ఇరుగ్రామాల రైతులకు కలుగుతున్న పంటల నష్టం సంబందించిన విషయాలను నేరుగా పరిశీలించామని,వాగుకు చేయాల్సి న మరమత్తులను సంభందిత అధికారులతో ఫొన్లో మాట్లాడమని త్వరలో వాగుకు మరమత్తులు చేపించి,రైతులను ఆదుకుంటామని తెలుపడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌గౌడ్,గుగులోతు బాలాజీ నాయక్,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

*గూడూరు, నవంబర్ 13, ప్రభాతవార్త*

మండలంలోని అయోధ్యాపురం, గూడూరు, మచ్చర్ల, బొద్దుగొండ గ్రామాల్లో ఐకెపి, జిసిసిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని, రైతులకు బంగారు యుగం ప్రారంభమైందని అన్నారు. రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని కోరారు. ఈ సందర్భంగా ఐకెపి కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న మహిళా సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో తహసిల్దార్ నాగభవాని, ఎఓ మాలిక్, ఐకెపి విఓల అధ్యక్ష, కార్యదర్శులు, సిసిలు, విఓఎలు, కాంగ్రెస్‌పార్టీ జిల్లా, మండల నాయకులు పలువురు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన స్థానిక విలేకరి కుమారుడు సోహెల్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మురళీనాయక్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు.

## గూడూరులో కాళోజి వర్ధంతి

*గూడూరు, నవంబర్ 13, ప్రభాతవార్త*

సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో గురువారం గూడూరులో ప్రజాకవి కాళోజి వర్ధంతి వేడుకలు నిర్వహించడంతో పాటు ఇటీవల మృతి



చెందిన మరో ప్రజా కవి అందెశ్రీకి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్య మాట్లాడుతూ ప్రజాకవులుగా సమాజ హితం కొరకు, తెలంగాణ అస్థిత్వం కొరకు అందించిన సేవలను కొనియాడారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పట్టణంలోని చంద్రుగూడెం గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యయన వేదిక నాయకులు మోకాళ్ల వెంకన్నతో పాటు పలువురు ఎహెచ్‌ఎస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలి

*కొత్తగూడ, నవంబర్ 13, ప్రభాతవార్త*

గిరిజన సంక్షేమ శాఖ లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని టి పి టిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య కోరారు. గురువారం కొత్తగూడ స్పోర్ట్స్ స్కూల్ ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం



మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా టి పి టి ఎఫ్ ఆధ్వర్యంలో గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల,మరియు గిరిజన మోడల్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. గిరిజన సంక్షేమ శాఖలో బదిలీలు పదోన్నతులు కల్పించడంలోనూ, కారుణ్య నియామకాలు జరపడంలోనూ,పిఎస్ హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేయడంలోనూ, గిరిజన పాఠశాలలకు నిర్వహణ గ్రాంట్లు మంజూరు చేయడంలోనూ ప్రభుత్వం తీవ్రమైన వివక్ష చూపుతున్నదన్నారు. ఇప్పటికైనా కాలయాపన చేయకుండా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బారావు, రేగ పాపయ్య ,సుంచ శ్రీను ,సరస్వతి ,దనసరి పాపయ్య ,విజయలక్ష్మి మ్మ, కొమ్మక్క,స్వరూప, రాజేందర్, కీర్తి ప్రియ, యాదగిరి ,భరత్ ,సూర్యనారాయణ, రవి పాల్గొన్నారు.

## ఘనంగా బిర్సాముండ జయంతి వేడుక

*గంగారం, నవంబర్13, ప్రభాతవా*


భ్రారత స్వాతంత్ర్య సమర యోధుడు, గిరిజన నాయకుడు బిర్సా ముండా జన్మదిన వేడుకలు మర్రిగూడెం గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ ఉద్యోగుల సంఘం నాయకులు సువర్ణపాక జగ్గారావు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ బిర్సా ముండా 22 ఏళ్ల వయస్సులోనే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించి. భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడన్నారు. చోటనాగ్పూర్ పీఠభూమిలో జరిగిన ముండా తిరుగుబాటుకు అయన నాయకత్వం వహించి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఉల్గులాన్ అనే ఉద్యమానికి నాయకత్వం వహించి పోరాడాడన్నారు. ఈ వేడుకలలో పిసా మొబిలైజరు సువర్ణపాక నర్సయ్య బాబీ, గ్రామకార్యదర్శి పూనెం శ్రవణ్, కారోబార్ బొల్లెపల్లి నాగేశ్వరావు, గ్రామపెద్ద మనుషులు సువర్ణపాక లక్ష్మీ మ్మ నర్సు, పులుసం శివకుమార్, తుర్స నిలమయ్య, సువర్ణపాక మహేందర్, మనోహర్, మద్దెల సమ్మయ్య, సతీష్ పాల్గొన్నారు.



## మాలల ఛలో ఢిల్లీ విజయవంతం చేయాలి

*గూడూరు, నవంబర్ 13, ప్రభాతవార్త*

ఈనెల 26న ఢిల్లీలో నిర్వహించనున్న రాజ్యాంగ హక్కుల సాధన సభను విజయవంతం చేయాలని జాతీయ మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వల జయపాల్ కోరారు. గూడూరులో గురువారం ఛలో ఢిల్లీ కరపత్రాల ఆవిష్కరణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ వర్గీకరణ రోస్టర్ జిఓ 99, 20లు రాజ్యాంగ వ్యతిరేకమన్నారు. దీనిని పునఃసమీక్షించాలని, ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని 20కి పెంచాలని డిమాండ్ చేసారు. ధళితులపై దాడులను అరికట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. పాలకులు తమ స్వార్థ రాజకీయాల కోసం రాజ్యాంగంపై వివిధ రూపాల్లో దాడి చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు మండల అధ్యక్షుడు చీదురు హరిష్‌తో పాటు బేతం లక్ష్మీనారాయణ, గుమ్మడి సుధాకర్, దోమ ఉపేందర్, పత్తెం ఉపేందర్, సదువాల వీరస్వామి, దార రఘు, నీలం సతీష్, కురివిం కళ్యాణ్, గుండు రాములు, బత్తుల యాదగిరి, దోమ వెంకన్న పాల్గొన్నారు.






## ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి అమలు చేయాలి

*కొత్తగూడ, నవంబర్ 13, ప్రభాతవార్త*

ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సి అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ డిమాండ్ చేశారు. కొత్తగూడెంలో గురువారం నిర్వహించిన టి ఎస్ యు టి ఎఫ్ కొత్తగూడ, గంగారం మండలాల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. టెట్ మినహాయింపుకై విద్య హక్కు చట్టం!!నిబంధన సవరించాలని,గురుకులాలతో పాటు జిల్లా, మండల పరిషత్ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల పండిట్, పిఇటీ పోస్టులను అప్ గ్రేడ్ చేసి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలన్నారు. పదోన్నతుల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సీనియర్ ఉపాధ్యాయులకు అశనిపాతంలాగా మారిందని, సీనియర్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించే విధంగా విద్యాహక్కు చట్టానికి సవరణ చేయాలన్నారు. అన్ని గురుకులాలతో పాటు అన్ని యాజమాన్యాలలోని పాఠశాలల విద్యార్థుల, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని,



అశాస్త్రీయమైన గురుకుల టైం టేబుల్ ను మార్చాలని, గురుకుల, ఎయిడెడ్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పీ ఈ టీ పోస్టులను అప్ గ్రేడ్ చేసి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని అన్నారు. తెలుగు, హిందీ, పిఈటి పోస్టుల్లో సర్వీస్ రూల్స్ సవరించి ఎస్జీటీలకు పదోన్నతులు కల్పించాలన్నారు. ఖాళీగా ఉన్న ఎంఈఓ,డిప్యూటీ డిఈఓ,డైట్ లెక్చరర్ పోస్టులకు పదోన్నతులు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం పెండింగ్లో ఉంచిన ఐదు డీఏలను విడుదల చేయటంతోపాటు, ఈ కుబేర్లో ఉన్న పెండింగ్ బిల్లులను చెల్లించాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయలనీ డిమాండ్ చేశారు . ఉద్యోగ, ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు అందించి ఇహెచ్‌ఎస్ పథకం ద్వారా వైద్యం అందించాలన్నారు. ఈ సమావేశంలో రెండు మండలాల అధ్యక్షులు పూణెం రామచందర్, బత్తుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ఇ. నరసింహారావులతో పాటు బి మంగిలాల్ ఎం వీరస్వామి వజ్జ శ్రీరాములు ఇరుప జయసుధ డి మోహన్ లాల్ పి శ్రీ కళ ఈ నారాయణ కే రాధిక కే సుకన్య వి సుభాష్ టి శ్రీరాములు జె శివకృష్ణ సాయిలు వీ కిషంధర్ పాల్గొన్నారు.

## ఎమ్మార్సీలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

*కేసముద్రం, నవంబర్ 13, ప్రభాతవా*

నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు మండల విద్యావనరుల కేంద్రం నుండి పాఠశాలకు తరలిస్తుండగా జరిగిన ఆటో ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థుల ఘటనకు సంబంధించి బాధ్యులను చేస్తూ మండల విద్యావనరుల కేంద్రం సిబ్బందిని, సిఆర్పిని ఉద్యోగం నుంచి తొలగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈరోజు కేసముద్రం మండలంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ మాట్లాడుతూ ఎలాంటి విచారణ జరపకుండా సంఘటనకు ఏమాత్రం సంబంధంలేని సమగ్ర శిక్షా ఉద్యోగులను ఉద్యోగం నుండి తొలగించడం అన్యాయమని, రెండు రోజుల క్రితం 825 మంది సిఆర్పిలకు విద్యాశాఖ కమీషనర్ షోకాజ్ నోటీసు ఇవ్వడం కాంట్రాక్ట్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం యొక్క వ్యతిరేక వైఖరి కనిపిస్తోందని, గత సంవత్సరం రెగ్యులర్ కోసం సమ్మె చేసిన సాకుతో ప్రభుత్వం, అధికారులు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ, సంబంధం లేని విషయాలకు సమగ్ర శిక్షా ఉద్యోగులను బాధ్యులను చేస్తూ మానసికంగా ఆందోళనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే టర్మినేషన్ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు వెన్ను బిక్షపతి, పత్తిపాక ఉపేందర్, బానోత్ బిక్షపతి పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో జీవన నైపుణ్యాల వృద్ధికి స్ఫూర్తి కార్యక్రమం

**వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**

**వరంగల్ సిటీ నవంబర్ 13 ప్రభాతవార్త**



విద్యార్థుల్లో జీవన నైపుణ్యాల వృద్ధికి, మానసిక దృఢత్వాన్ని పెంపొందించడానికే "స్ఫూర్తి" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అభిప్రాయపడ్డారు. గురువారం వరంగల్ నగర పరిధి రంగశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన స్ఫూర్తి కార్యక్రమంలో కలెక్టర్ సత్య శారద, జిల్లా పరిషత్తు సీఈఓ, ఇంచార్జి డిఆర్డీఓ రామిరెడ్డి లతో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మానసిక నైపుణ్యాన్ని పెంచుకోడానికి విద్యార్థులతో కలిసి మూడు షార్ట్ ఫిల్మ్స్ తిలకించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు భయం విడితే ఏదైనా సాధించగలరని జిల్లా స్థాయిలో పిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని నెలకొల్పే విధంగా ప్రేరణ కలిగిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో ధైర్యం లోపించడం వలన సరైన విద్యను అభ్యసించలేకపోతున్నారని, సమాజంలో జరుగుతున్న ప్రతి విషయం పట్ల ధైర్యం ప్రదర్శించినప్పుడే విద్యార్థుల్లో నిజమైన సృజనాత్మకత వెలుబడుతుందన్నారు. ఆరోగ్యకరమైన పిల్లలను నిర్మించడానికి, శారీరక అభివృద్ధితో పాటు మానసిక అభివృద్ధిపై దృష్టి సారించి ఈరోజు స్ఫూర్తి కార్యక్రమం ద్వారా దాదాపు 100 పాఠశాలల్లో జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, విశ్రాంత ఉపాధ్యాయులు, వివిధ రంగాల నిష్ణాతులతో విద్యార్థులకు ఎదురయ్యే సమస్యలు, పోటీతత్వం, అడ్డంకులు, సవాళ్ళ, సమయం స్ఫూర్తి, ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంపొందించుకోవడం పై వివరించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలల్లో నిర్వహిస్తున్న స్ఫూర్తి కార్యక్రమాన్ని త్వరలో ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలకు విస్తరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయురాలు వనజ, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాలతోనే బిసిలకు సముచిత న్యాయం

**టిజెఏసి జిల్లా కన్వీనర్ డోలి సత్యనారాయణ**

**గూడూరులో బిసి ధర్మపోరాట దీక్ష**

**గూడూరు, నవంబర్ 13, ప్రభాతవార్త**



రాజకీయాలకు అతీతంగా బిసి జాతులన్నీ ఏకమై తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ పోరాట రీతిలో ఐక్య పోరాటాలు కొనసాగిస్తేనే బిసిలకు రిజర్వేషన్ల సాధన విషయంలో తగిన న్యాయం జరుగుతుందని టిజెఏసి జిల్లా కన్వీనర్ డోలి సత్యనారాయణ అన్నారు. బిసి జెఏసి గూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బిసి ధర్మపోరాట దీక్షను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సామాజిక న్యాయ పరంగా, రిజర్వేషన్ల పరంగా స్వాతంత్రానికి పూర్వం, స్వాతంత్ర్యానంతరం కూడా ఈ దేశంలో బిసిలు అణచివేతకు గురవుతున్నారని, విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రాష్ట్ర జనాభాలో 56.11 శాతంగా ఉన్న బిసిలు న్యాయపరంగా రిజర్వేషన్లు పొందాల్సి ఉండగా నేడు బిసిలు తమ అస్థిత్వం కోసం పోరాటాలు చేయాల్సి రావడం దురదృష్టకరమన్నారు. జవహర్‌లాల్‌నెహ్రూ దేశ ప్రధానిగా ఉన్న రోజుల్లో ఏర్పాటు చేసిన కాకా కలార్కర్ కమిషన్ దేశ వ్యాప్తంగా ఉన్న 2399 బిసి కులాలకు సామాజిక న్యాయం జరగడంలేదని నివేదించినప్పటికీ అప్పటి పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. దేశంలో ఎమర్జెన్సీ ఎత్తేసిన తర్వాత కూడా బిసిల లెక్క తేల్చేందుకు ఏర్పాటు చేసిన మండల కమీషన్ నివేదికలను కూడా పట్టించుకోకపోవడంతో ఆనాడే ఉవ్వెత్తున బిసి ఉద్యమం కొనసాగిందన్నారు. రాష్ట్రంలో ఎన్ని సర్వేలు చేసినా, లెక్కలు తీసినా బిసిలు, బిసి ఉపకులాల లెక్కలు తేల్చడానికి ప్రభుత్వాలు సాహసించడంలేదన్నారు. చట్ట సభల్లో బిసిల గురించి అనర్గళంగా మాట్లాడుతూ పాలకులు బిసిలను మోసగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో బిసి రిజర్వేషన్లపై రాజకీయ పార్టీల చిత్తశుద్ధి ఏమిటని ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. రిజర్వేషన్ల సాధన కొరకు బిసిలు ఐక్యంగా ఉద్యమించాలని, ఈ పోరాటంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా అధిగమించి ముందుకు సాగాలని అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించిన బిసి రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో కూడా ఆమోదించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చేంత వరకు కూడా బిసి ధర్మ పోరాటాలను ఉవ్వెత్తున ముందుకు తీసుకుపోవాలని, ఇందుకొరకు రాజకీయాల కతీతంగా బిసిలందరూ ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ దీక్ష శిబిరంలో బిసి జెఏసి మండలశాఖ చైర్మన్ వీర భిక్షపతి, కన్వీనర్ కల్ల విష్ణు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు ముంజాల రాజేందర్, పెదకాను కుమారస్వామి, వేముల వెంకన్న, జెరిపోతుల వెంకన్న, పిండ్రాల రాందాసు, పుట్ట ఐలయ్య, పొడిషెట్టి సురేష్, ఎం సత్యనారాయణ, గుర్రపు యాకాంబ్రం, చెల్పూరి వెంకన్న, సమ్మెట సుధాకర్, మాదాసు రమేష్, నూకల ఉపేందర్, నూకల సురేందర్, బుడిగె సతీష్, చిట్టె వెంకటేశ్వర్లు, గుండెబోయిన మల్లేష్, రాసమల్ల వెంకటేశ్వర్లు, తండ శ్రీహరి, ఎ ఉప్పలయ్య, ఎస్ రాంచందర్, దోని యాదగిరి, మంగ చేరాలు, కోరె కొమురయ్య, మండల కొమురయ్య, ఉపేందర్, సంజీవ, టి కృష్ణ, వి మల్లేష్, పి శ్రీనివాస్, పి నవీన్, ఆర్ రాములు, ఆర్ యాకయ్య, పి మల్లయ్య, ఎం సదానందం, గద్దల శ్రీనివాస్, బీమగాని యాదగిరి, బాలరాజు పాల్గొనగా సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్య, టిడబ్ల్యుజె జిల్లా అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆర్ సత్యనారాయణ, గోపా జిల్లా కోశాధికారి కంకటి ముక్కేశ్వర్లు దీక్షా శిబిరానికి తమ సంఘీబావం తెలిపారు.

# వసతిగృహాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని పత్తిపాక బాలుర ఆశ్రమ హైస్కూల్, మైనార్టీ సంక్షేమ వసతిగృహం, స్పెషల్ ఎస్టీ బాయ్స్ హాస్టల్‌ను గురువారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. స్టడీరూం, వంటగది, భోజనశాల, మరుగుదొడ్ల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో స్వయంగా మాట్లాడి విద్యాబోధనలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన వేడి ఆహారాన్ని అందించాలన్నారు. మెనూ అమలు పరుచాలన్నారు. ప్రతి సబ్జెక్టులో పిల్లలకు మెళకువలు నేర్పుతూ వారి మేధస్సును వెలికి తీయడానికి కృషిచేయాలన్నారు. శీతాకాలం నేపథ్యంలో పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వారి ఆరోగ్య పరిస్థితులను నిత్యం గమనిస్తూ ఉండాలని ఆదేశించారు.

# ధాన్యం డబ్బుల చెల్లింపులో జిల్లా ఫస్ట్

**- ట్యాగ్‌చేసిన మిల్లులకే ధాన్యం తరలించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం డబ్బుల చెల్లింపులో రాష్ట్రస్థాయిలో జనగామ జిల్లా మొదటిస్థానంలో ఉందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. ధాన్యం కొనుగోలు పురోగతి మీద వివిధ శాఖలకు సంబందించిన జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులతో గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ నుండి గుగూల్ మీట్ ద్వారా సమీక్షించారు.ముందుగా ప్రతీకేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన ధాన్యంఎంత, అందులో ఎంతమేరకు కొనుగోలు చేశారు,ఇంకా తేమశాతం రావాల్సిన ధాన్యం ఎంతఉంది, కొనుగోలు పూర్తయిన ధాన్యం వివరాలు ఆన్లైన్‌లో నమోదు చేసారా లేదా, అలాగే కొనుగోలు అయిన ధాన్యం ట్యాగ్‌చేసిన మిల్లులకి తరలిస్తున్నారా లేదా అని ప్రతీకేంద్రం వారీగా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్‌కి సంబందించి ధాన్యండబ్బుల చెల్లింపులో రాష్ట్రస్థాయిలో జనగామ జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు.గతసంవత్సరం ఇదేనెలలో 3853మంది రైతుల నుంచి 21158.24మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలుచేసి 20కోట్ల రూపాయలను చెల్లించగా ప్రస్తుత సీజన్‌కి ఇప్పటివరకు 7657మంది రైతుల నుండి 37099.52 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 61కోట్ల చెల్లింపులు జరిగాయన్నారు.ధాన్యం కొనుగోలులో ప్రతీసారి రికార్డ్ సృష్టిస్తున్న నేపథ్యంలో ఈసీజన్‌లో కూడా ధాన్యంకొనుగోలు ప్రక్రియ సజావుగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి కావాలన్నారు. తేమశాతం వచ్చి కొనుగోలుకి సిద్ధంగా ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరగాలన్నారు.అదే విధంగా కొనుగోలుకి సంబందించిన రిజిస్టర్‌లన్నీ పక్కాగా నిర్వహించాలన్నారు.కొనుగోలు పూర్తయిన ధాన్యం ట్యాగ్ చేసిన మిల్లులకు మాత్రమే తరలించాలన్నారు.ధాన్యంకొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా స్పెషల్ ఇన్స్పెక్షన్ టీంను నియమించి పర్యవేక్షణ చేసేలా తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ గూగుల్ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ బెన్‌షాలోమ్, ఆర్డీవోలు, పీడీ డీఆర్డీఓ, డీఎం సివిల్ సప్లయ్, డీసీఎస్ఓ, ఎసీఎస్ఓ, జిల్లా మార్కెటింగ్ అధికారి, వ్యవసాయశాఖ అధికారి, డీసీఓ, ఏఓ కలెక్టరేట్, తహసీల్దార్‌లు ఎంపీడీఓలు, మండల వ్యవసాయ అధికారులు, ఎఈఓలు, పీఏసీఎస్ సీఈఓ లు, ఏపీఎంలు సీసీలు పాల్గొన్నారు.

# యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**కాటారం డిఎస్పి సూర్యనారాయణ**

**మహదేవపూర్, నవంబర్ 13, ప్రభాతవార్త**

నాకాబంది లో భాగంగా గురువారం మహదేవపూర్ మండలంలోని మహదేవపూర్ గ్రామమును కాటారం డిఎస్పి సూర్య నారాయణ, మహదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు తో కలిసి మహదేవపూర్ ఎస్సై కే.పవన్ కుమార్ సందర్శించడం జరిగింది. నెంబర్ ప్లేటు లేని వాహనాలను గుర్తించి వాటికి జరిమానా విధించారు. అలాగే నిషేధిత పదార్థాలైన గుడుంబాను, గంజాయి, గుట్కా లను ప్రోత్స హించవద్దని, ఒకవేళ ఎవరైనా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత బాగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. కొత్తవారు ఎవరు వచ్చిన తమకు సమాచారం అందించాలని, అలాగే మీ ఊరి నుండి ఎవరైనా సొంత గ్రామాలకు వెళ్లిపోయిన ఆ సమాచారం మాకు తప్పకుండా తెలియజేయాలని తెలిపారు. కొత్తవారు ఎవరు ఊరిలోకి వచ్చిన పోలీసులకి సమాచారం అందించాలని సూచించారు. అలాగే ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. ఊరిలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామని తెలపడం జరిగింది. 26 నెంబర్ ప్లేట్ లేని వెహికిల్ లను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. డీఎస్పీతో పాటు మహాదేవపూర్ మహదేవపూర్, కాటారం సిఐలు ఎన్. వెంకటేశ్వర్లు, నాగార్జున రావు, మహదేవపూర్ ఎస్సై కే. పవన్ కుమార్ , పలిమెల ఎస్సై రమేష్, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి , కాటారం ఎస్సై శ్రీనివాస్ , కొయ్యూరు ఎస్సై నరేష్ గారు, మహాముత్తారం ఎస్సై మహేందర్, పి ఎస్ ఐలు రాజశేఖర్, రాజన్ కుమార్, ఉమెన్ ఎస్సై , మానస, టీజీఎస్పీ పార్టీ, సివిల్ పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.



## వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

**-జిల్లా వైద్యాధికారి సాంబశివరావు**

నల్లబెల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త



వైద్య సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా వైద్యాధికారి బీ.సాంబశివరావు ఆదేశించారు. ఈ సందర్భంగా మండలంలోని మేడపల్లి ప్రాథమిక వైద్య శాలను గురువారం ఆయన సందర్శించారు. ముందుగా రికార్డుల తనిఖీ నిర్వహించి సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన తగు సూచనలు చేశారు. సిబ్బంది సమయపాలన పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఎన్‌సీడీ కార్యక్రమాన్ని ప్రభుత్వం పెట్టిన సమయానికి అనుగుణంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టి చలి తీవ్రత పెరుగుతుండటంతో చిన్నారులకు, వృద్ధులకు వైద్య సిబ్బంది తరుచు అవగాహన కల్పించి సాధ్యమైనంత వరకు ఉదయం వేళ, రాత్రి వేళ ఆరుబయటకు రాకుండా ఉండేలా వారికి అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడపల్లి వైద్యాధికారి జ్యోతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలలో గీజర్లను ఏర్పాటు చేయాలి

నల్లబెల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త



ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రభుత్వ సంక్షేమ వసతీ గృహాలలో విద్యావర్థులకు వేడినీళ్లను అందించే గీజర్లను ఏర్పాటు చేయాలని కోరుతూ విద్యార్థి సంఘాల నాయకులు అదనపు కలెక్టర్ సంధ్యారాణికి గురువారం వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎబీఎస్ఎఫ్ తెలంగాణ దళితవిద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శులు బొట్ల నరేష్, బట్టు సాంబయ్యలు మాట్లాడుతూ గత వారం రోజులుగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టి చలితీవ్రత పెరగడంతో విద్యార్థులు చన్నీటి స్నానంతో అనారోగ్య ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాంటి అనారోగ్య పరిస్థితి రాకుండా ప్రభుత్వ వసతి గృహాలలో వేడి నీళ్ల కోసం గీజర్లను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రాన్ని పంపించినట్లు వారు తెలిపారు. ప్రభుత్వం వెంటనే విద్యార్థుల అనారోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సంక్షేమ హాస్టళ్లలో వేడినీళ్లను అందించే గీజర్లను ఏర్పాటు చేయాలని కోరారు.

## స్మశాన వాటిక రోడ్డుకు మరామత్తులు చేపట్టాలి

చిన్నగూడూరు,నవంబర్13,ప్రభాతవార్త:



మండలంలోని తుమ్మలచెరువు తండా గ్రామంలో స్మశాన వాటికకు వెళ్లే రోడ్డుకు మరామత్తులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. గత ఏడాది వచ్చిన భారీ వర్షాలకు చెరువు అలుగునీరు ఉధృతంగా ప్రవహించి స్మశాన వాటికకు వెళ్లే రోడ్డు కొట్టుకపోయింది. దీంతో అధ్వన్నంగా మారి స్మశాన వాటికకు వెళ్లే అందుకు గ్రామస్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని మాజీ సర్పంచ్ సరియానాయక్ అన్నారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్మశాన వాటికకు వెళ్లే రోడ్డుకు మరామత్తులు చేపట్టాలని కోరుతున్నారు.

## అందెశ్రీ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీల ఆహ్వానం

నల్లబెల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త

తెలంగాణ ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ అకాల మరణం బాదాకరమని ఆ మహానుభావుడి జీవిత చరిత్రపై జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలకు ఆహ్వానం పలుకుతున్నట్లు తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ మహానుభావుడు అయిన అందెశ్రీ జీవిత చరిత్రపై ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 8, 9, 10 తరతగతులు విద్యనభ్యాసించే బాలబాలికలు జిల్లా వ్యాప్తంగా ఇంగ్లీషు తెలుగు మీడియాలలో వ్యాసరచన పోటీలు నిర్వహణలో పాల్గొని ఈ నెల 25న విద్యార్థులు వ్రాసిన వ్యాసరచనలను రిజిస్టర్ పోస్టు ద్వారా తమకు అందజేయాలని బట్టు సాంబయ్య కోరారు. ఇంటి నెంబర్ 1-83 గ్రామము, పోస్టు రంగాపురం, మండలం.నల్లబెల్లి, జిల్లా వరంగల్ 506350 అనే చిరునామాకు పంపించాలని ఆయన కోరారు. ఒక పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు మాత్రమే వ్యాసరచనలు పంపించాలని దీని కోసం వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల వివరాలను ధృవీకరించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు సంబంధించిన విద్యార్థులకు ప్రశంస పత్రంతో పాటు జ్ఞాపికను అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ అనుమతి పొందిన పాఠశాలల విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు.

## ఏ లాంటి ఆంక్షలు లేకుండా పత్తి ఉత్పత్తులను కొనుగోలు చేయాలి

**కోతలు విధిస్తే ఉపేక్షి ంచేది లేదు**

**కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు.**

చిట్యాల, నవంబర్ 13 ప్రభాతవార్త :

సీజన్ వర్షాలతో పాటు, తుఫానుల కారణంగా పత్తి పంటలు తీవ్రంగా నష్టపోయాయని, రైతుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని, ఏ లాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన పత్తి ఉత్పత్తులన్నింటినీ కొనుగోలు చేయాలని మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని శ్రీ మురుగన్ కాటన్ ఇండస్ట్రీ లోనీ కొనుగోలు కేంద్రాన్ని వారు గురువారం సందర్శించారు. రైతులు తీసుకువచ్చిన పత్తిని పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన పత్తిలో కోత విధిస్తున్నారని, క్వింటాల్ కు 10 కిలోల పత్తిని నాణ్యత, తేమ సాకుతో కోతలు విధించడం పై మండిపడ్డారు. ఓ దిశలో బి ఆర్ఎస్ నాయకులు సీసీఐ అధికారులు, మిల్లర్ యజమానీ ల మధ్య వాగ్వాదం జరిగింది. అది కాస్త తీవ్రమై తోపులాటకు దారితీసింది. బి ఆర్ఎస్ నాయకులు చేస్తున్న నిరసన పరిస్థితిని మిల్లు యజమాని పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ శ్రావణ్ కుమార్ సిబ్బందితో వచ్చి నిరసన కార్యక్రమాన్ని విరమింప చేశారు. అనంతరం మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ లు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం ఎప్పటికీ రాణించబోవని అన్నారు. పత్తి ఉత్పత్తులలో కోత విధిస్తే ఉపేక్షి ంచేది లేదని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి రైతు పత్తిని కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కొనుగోలు చేసిన రైతులకు వ్యవసాయ శాఖ ఇచ్చిన హామీ మేరకు రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లోకి డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి రవీందర్రావు, మండల యూత్ ప్రెసిడెంట్ తౌటం నవీన్, టౌన్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీధర్, మండల నాయకులు సాదా మల్లయ్య, పాండ్రాల వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్, ఏలేటి రాజు, పర్లపల్లి భద్రయ్య, దామెర రాజు, నోముల నాగరాజు, మర్రి నరేష్, శ్రీనివాస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సహకారంతో మెగా జాబ్ మేళా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్ సహకారంతో ప్రముఖ మొబైల్ ఫోన్ విడిభాగాల తయారీ కంపెనీ ఫాక్స్ కాన్ కంపెనీ లో బ్లూ ఓషన్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ కంపెనీ నిర్వహించనున్న మెగా జాబ్ మేళా (మహిళలకు) ను మహిళలు ఉపయోగించుకోవాలి అన్నారు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ 10వ తరగతి విద్యార్హత తో ,18 నుండి 35 వయస్సు కలిగి ఉన్న మహిళలు అర్హులు.హైదరాబాద్ లో 18 వేల నెల వారి వేతనం తో జాబ్ ఇవ్వబడును.ఈ అవకాశాన్ని నిరుద్యోగ మహిళలు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు.ఈనెల 14 శుక్రవారం స్థలం:పద్మనాయక కళ్యాణ మండపం జగిత్యాల లో ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు.సంప్రదించాల్సిన వారుకార్యక్రమ కో ఆర్డినేటర్ సదాశివ రెడ్డి 9177879383

## కాళోజి స్పూర్తి దాయకుడు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..



తెలంగాణ ఉద్యమంలో ప్రజాకవి కాళోజీ సేవలు మరవలేవని, కాళోజీ సాహిత్యం ముందు తరాలకు ఆదర్శప్రాయమని కళాశ్రీ అధినేత గుండేటి రాజు కొనియాడారు...గురువారం స్థానిక దేవిశ్రీ గార్డెన్ యందు కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల ఆధ్వర్యంలో ప్రజాకవి స్వర్గీయ కాళోజీ నారాయణ రావు వర్ధంతి సందర్భంగా కాళోజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం వహించి ఘనంగా నిర్వహించారు. కళాశ్రీ అధినేత గుండేటి రాజు, కవయిత్రులు అయిత అనిత, మద్దెల సరోజన, లక్కరాజు శ్రీలక్ష్మీ ృ, కటుకం కవిత, ములస్తం లావణ్య, ఓదెల గంగాధర్, మద్దెల ప్రభాకర్, సవిత కంకటి, మాడిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ మృతుల కుటుంబాలకు నివాళి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త




ఢిల్లీలో ఉగ్రదాడిలో మరణించిన మృతులకు సంతాపం తెలియజేస్తూ గురువారం రాత్రి బిజెపి నాయకులు క్రొవ్వొత్తులతో నివాళులు అర్పించారు.పార్టీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.అమాయకుల ప్రాణాలు బలిగొన్న ఉగ్రవాదులను ఏరి పారేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం,జిల్లా నాయకులు కొలనూరు ముత్తవ్వ,ఇట్టి రెడ్డి లక్ష్మారెడ్డి,కూనబోయిన బాలరాజు,పిల్లి గోపాల్,తుమ్మనపల్లి కమలాకర్ రావు,క్రియాశీల సభ్యులు పినికాసి అనిల్,కూనబోయిన పరశురాములు,నాయిని శ్రీనివాస్,రమేష్ పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న డిఏలు విడుదల చేయాలి

**టి ఎస్ యూ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు పరకాల రవీందర్**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



పెండింగ్లో ఉన్న డి ఎ లను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పర్కాల రవీందర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని,పెండింగ్ లో ఉన్న డి ఎ లను విడుదల చేయాలని, పిఆర్సీ ని వెంటనే ప్రకటించాలని,స్థానికత ఆధారంగా 317 బాధిత ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు పంపించాలన్నారు . అనంతరం టి ఎస్ యూ టి ఎఫ్ సిరిసిల్ల మండల కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ ఎన్నికకు జిల్లా కోశాధికారి అంబటి రమేష్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు.అధ్యక్షులు వంగ మల్లేశం, ప్రధాన కార్యదర్శి: దాసరి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు బత్తిని అనిల్ కుమార్ఉపాధ్యక్షురాలు వేనీల , పల్లెవేని ఐలయ్య కార్యదర్శులు భానుచందర్ , గంగారాం, బైరి శ్రీనివాస్ , రాములు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడతానని అన్నారు.

## వరద బాధితులకు సహాయం అందించిన ఉద్యోగ సంఘాల నేతలను అభినందించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

*ప్రభాతవార్త సుబేదారి:*

హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరిష్ ఐఏఎస్ సూచన మేరకు వరద ప్రభావిత ప్రాంతాల బాధితుల సహాయార్థం టీఎన్జీవో, టీజీవో, ట్రేస్స, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం,మిషన్ భగీరథ,నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం, డ్రైవర్స్ అసోసియేషన్ తదితర సంఘాల సహాకారంతో 500 నిత్యవసర సరుకుల కిట్స్ మరియు బెడ్ షీట్స్ కొనుగోలు చేసి వాటిని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ద్వారా వరద ప్రభావిత ప్రాంతాల్లో నష్టపోయిన కుటుంబాలకు అందించుట కొరకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో వారికి జేఏసీ నేతలు అందజేయడం జరిగినదిఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగులు వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సామాజిక బాధ్యతగా భావించి వారికి కావలసిన నిత్యవసర సరుకులు మరియు బెడ్ షీట్స్ అందజేయడం అభినందనీయమని మరియు ఉద్యోగులను వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు ముందుకు వచ్చేలా చేసిన టీఎన్జీవో, టీజీవో, ట్రేస్సా, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం, డ్రైవర్స్ అసోసియేషన్ తదితర సంఘాల నేతలను అభినందించారు.ఈ సందర్భంగా ఆకుల రాజేందర్, ఆకవరపు శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులుగా సామాజిక బాధ్యతతో ప్రజలకు సహాయ సహకారాలు అందించుటకు ఎల్లవేళల ముందు ఉంటామని పేర్కొన్నారు.

## తొలిసారి సోమిడి లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం


*నవంబర్ 13 కాజీపేట్ మండల్ (ప్రభాత వార్త)*



సోమిడి,కాజీపేట రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ,ప్రజా ప్రభుత్వం రైతు అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతోందని వరంగల్లు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని.రాజేందర్ రెడ్డి అన్నారు.గురువారం కాజీపేట సోమిడిలో నూతనంగా వరి కొనుగోలు కేంద్రాన్నిప్రారంభించారు.గతంలో కొనుగోలు కేంద్రం అందుబాటులో లేక రైతు దూర ప్రాంతాలకు ధాన్యాన్ని తరలించి అమ్మేవారని తమ ఆవేదన అర్థం చేసుకుని రైతుల పక్షపాతిగా నిలిచిన ఎమ్మెల్యే కి స్థానిక రైతులు సత్కరించి కృతజ్ఞతలు,తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు బలంగా ఉంటే గ్రామం బలంగా ఉంటుంది, గ్రామం బలంగా ఉంటే తెలంగాణ బలంగాఉంటుంది.గతంలో పాలించిన నేతలు కూడా సోమిడి రైతులకు అండగా నిలిచిన దాఖలాలు లేవు.కానీ, మా ప్రభుత్వం ఆ లోటును గుర్తించింది. స్థానికంగా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే కాజీపేట, సోమిడి రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని భావించి జిల్లా కలెక్టర్,వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష జరిపి,సోమిడిలో కచ్చితంగా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని నేను విజ్ఞప్తి చేశాను.ఇంతవరకు సోమిడి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం లేకపోవడం వల్ల రైతులు సమీప ప్రాంతాలకు వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇకపై రైతులు మీ గ్రామంలోనే ధాన్యం విక్రయించగలిగేలా ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చాం.అన్నారురైతు అన్న మన రాష్ట్ర అభివృద్ధికి మూలస్తంభం. ఆయన చెమట చిందిస్తేనే మన కుటుంబాలు అన్నం తింటున్నాయి. ప్రతి రైతు ధాన్యానికి సరైన ధర లభించాలి, ఎవరూ నష్టపోకూడదు ఇదే మా ప్రజా ప్రభుత్వ ధ్యేయం.ఈ కేంద్రం ద్వారా రైతులు మధ్యవర్తుల జోలికి వెళ్లకుండా నేరుగా ప్రభుత్వానికి అమ్మే అవకాశం కలుగుతుంది. ధరలో పారదర్శకత ఉంటుంది, డబ్బులు సమయానికి రైతుల ఖాతాల్లో జమ అవుతాయి. ఇది రైతు గౌరవాన్ని కాపాడే దిశలో పెద్ద అడుగు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు క్షేమం రుణమాఫీ పథకం ద్వారా రైతులపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గిస్తున్నాం. రైతు బంధు పథకాన్ని పారదర్శకంగా కొనసాగిస్తూ, ప్రతి ఎకరాకు నేరుగా రైతుల ఖాతాల్లో సహాయం జలవుతుంది.అన్నారు.రైతు బీమా ద్వారా పంట నష్టం కలిగినప్పుడు రైతు కుటుంబాలకు తక్షణ సాయం అందించబడుతుంది.పంట ఉత్పత్తి మెరుగుపడటానికి ఉచిత విద్యుత్, ఎరువుల సరఫరా, రైతు సమన్వయ సమితులు వంటి చర్యలతో గ్రామస్థాయి నుండి రైతు దాకా పూర్తి మద్దతుఅందిస్తున్నాంఅన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్,సయ్యద్ విజయశ్రీ రాజాలి ,ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

## పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

*.రాయపర్తి ప్రభాతవార్త నవంబర్*



13111 మంది లబ్ధిదారులకు రూ.38 లక్షల 29 వేల రూపాయల సహాయం పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి చేతులమీదుగా పంపిణీ.పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈరోజు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. మొత్తం 111 మంది నిరుపేద లబ్ధిదారులకు రూ.38 లక్షల 29 వేల రూపాయల సహాయాన్ని పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ,ప్రజలకు అండగా ఉండే ప్రభుత్వం అంటే ఇది. సీఎం శ్రీ రేవంత్ రెడ్డి పాలనలో ప్రతి కుటుంబం భరోసా పొందేలా, అవసర సమయంలో ప్రభుత్వం చేతెత్తి నిలబడేలా చర్యలు తీసుకుంటోంది. ఈ సహాయనిధి ద్వారా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు తక్షణ సహాయం అందించడమే మా ప్రధాన లక్ష ్యం అని తెలిపారు. ప్రతి పేదవాడి కష్టాన్ని అర్థం చేసుకునే ప్రభుత్వం ఇది. సీఎం సహాయనిధి ద్వారా చికిత్స ఖర్చులు, ప్రమాదాలు, లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక సహాయం అందించడం ద్వారా ప్రజల జీవితాల్లో కొంత ఉపశమనం కలిగించగలగడం మాకు సంతోషంగా ఉంది అని పేర్కొన్నారు.వారి సూచనల మేరకు, లబ్ధిదారుల దరఖాస్తులను వేగంగా పరిశీలించి, అర్హులైన వారికి పారదర్శకంగా చెక్కులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు సీఎం సహాయనిధి పట్ల సంతోషం వ్యక్తం చేసి, ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామపార్టీ అధ్యక్షులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.యశస్విని రెడ్డి కార్యక్రమం ముగిసిన అనంతరం లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజా సంక్షేమ పథకాలను మండల స్థాయిలో విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని వారు భరోసా ఇచ్చారు.

## పోలీసులు అధికార పార్టీ తొత్తులుగా మారారు

*నవంబర్ 13, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్*



:రెండు మూడు రోజుల నుంచి బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టారు... పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా ఉండటం కరెక్ట్ కాదు, ఈ రోజు వరంగల్ కమిషనర్ కి ఇదే విషయం తెలిపాం అని శాసనమండలి ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి అన్నారు.గురువారం బాలసముద్రంలోని టిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మధుసూదనాచారి మాట్లాడుతూ కేసీఆర్ ఎంత ఎదిగిన కూడా ప్రజాస్వామ్యం లో ఎక్కడ కూడా ఈ విధంగా దిగజారిన రాజకీయాలు చేయలేదు. అసాధ్యం అనుకున్న తెలంగాణ ను సుసాధ్యం చేసి సాధించుకున్నాం. పోలీసు కేసులకు అదరం బెదరంపోలీసులు ఎప్పుడైనా సరే నిస్పక్షపాతంగా విధులు నిర్వహించాలి.వరంగల్ లో ఇప్పుడు పడినటువంటి కుండపోత వర్షాలు 70, 80 ఏండ్లలో ఏనాడూ చూడలేదు.సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనలో వరదబాధితులను పరామర్శించడానికి వచ్చారు. వారి పర్యటన పరామర్శ కంటే రాజకీయ పబ్బం కోసం వచ్చినట్టు ఉంది. కనీసం 50 లక్షల జనాభా ఉన్న నగర ప్రజల కోసం 3 గంటల సమయం కూడా కేటాయించకపోవడం దారుణం.బీసీలకు అంటే మాకు జరిగే అన్యాయం, అక్రమాలను సహించేది లేదు, 42 శాతం అమలు చేయకుండా స్థానిక ఎన్నికలకు వెళ్తాము అంటే ఊరుకునేది లేదు.ఎవరి మెప్పు కోసం పోలీస్ లు బీ ఆర్ ఎస్ కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్నారు.ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ...70 ఏండ్ల పాలనలో కాంగ్రెస్, బీజేపీలే ఎక్కువ కాలం ఈ రాష్ట్రాన్ని, జిల్లాను పాలించారు. కానీ 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో వరంగల్ పై కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారు. వేలాది కోట్ల రూపాయలు నిధులు ఓరుగల్లుకు మంజూరు చేశారు. రోడ్లు, నాలా మరమ్మత్తు, అంతర్గత రోడ్ల నిర్మాణాలు చేపట్టాం. అభివృద్ధి చేశాం. నాలా అక్రమ నిర్మాణం ఎవరు చేశారో బయట పెడుతాం. 2 ఏండ్ల కాలంలో ఏం చేశారు. వరద బాధితులకు సాయం చేతినిండా చేయాలి. వారిని కించపరిచేలా మాట్లాడకూడదు, వరద బాధితులకు బీఆర్ఎస్ పార్టీ రెండు రోజుల పాటు సాయం చేసింది. సహాయక చర్యల్లో పాల్గొంది. నగరం మునిగినందుకు కారణం పాలకులు, అధికారులు, మా హయాంలో నిర్మించిన అండర్ వాటర్ డక్ట్ క్రష్ గేట్లు ఎత్తకపోవడం వల్లే నగరం మునిగింది. 2 ఏండ్లలో కాంగ్రెస్ అన్ని వర్గాలకు అన్యాయం చేసింది. ఏ ఒక్క హామీనీ అమలు చేయలేదు. అన్యాయం జరిగిన ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం జనతా గ్యారేజ్ గా ఉన్నది. అధికారం ను అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నాయకులను ఇబ్బంది పెడుతున్నారు, మా విద్యార్థి నాయకులను పోలీసులతో అక్రమ కేసులు పెట్టించడం, కొట్టడం చేస్తున్నారు. ఇన్నాళ్లు సహించాం. ఇకపై పోరాడుతాం. మాపై దుష్ప్రచారాన్ని తిప్పికొడుతాం.ఎమ్మెల్యే నాయిని రాజేందర్ నాకు మిత్రుడు... మిత్రుడిగా సలహా ఇస్తున్న ధూమపానం ఆరోగ్యానికి హానికరం... బహిరంగంగా సేవించడం చట్ట విరుద్ధం ... ప్రజలకు సేవ చేయాలి ఆరోగ్యం జాగ్రత్త రాజేందర్, ఎన్నికల నిబంధనను అతిక్రమించి జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో ఉండడం చట్టాన్ని అతిక్రమించడం... ఆ అతిక్రమణను ఎత్తిచూపితే కేసులు పెడతారా... కేసులకు మాకు కొత్తకాదు, నీవు ఉద్యమం సమయంలో తుపాకీ ఎత్తిపెట్టావు... కానీ మానుకోట రాళ్ల మహిమను గుర్తు తెచ్చుకో, కేసులు పెడితే భయపడం, అదరం బెదరం... ప్రజాక్షేత్రంలో పోరాడుతాం, ప్రజల తరపున ప్రశ్నిస్తాం అని అన్నారు. మొదట కాళోజీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## కేంద్రం మేడలు వంచైనా బీసీ రిజర్వేషన్ సాధిస్తాం

*.ప్రభాతవార్త సుబేదారి:*

గురువారం రోజు రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు అష్టాంగ కార్యక్రమాలలో భాగంగా విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల్లో 42!! రిజర్వేషన్ సాధన కోసం... హన్మకొండలోని ఏకశిలా పార్క్ వద్ద బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షతన "బీసీల ధర్మ పోరాట దీక్ష" కార్యక్రమాన్ని జరిగింది. ఈ దీక్షను సామాజిక ఉద్యమ నాయకులు కూరపాటి వెంకటనారాయణ మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి బీసీల ధర్మపోరాట దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలతో పాటు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో అగ్రవర్ణాలు కూడా వారి జనాభా ప్రకారం వారికి రిజర్వేషన్లు అనుభవిస్తుంటే, జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు మాత్రం బీసీల జనాభా ప్రకారం రిజర్వేషన్లను కల్పించడంలో అగ్రవర్ణాల పార్టీలు కుట్రలు చేస్తున్నాయని, బీసీలకు రిజర్వేషన్లను కల్పిస్తే, ఆధిపత్య కులాల పెత్తనం నడవదని భావించి బీసీల రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. , బీసీలకు తీవ్రమైన అన్యాయం చేసి, భూగర్భంలో కలిసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోద్నిపజేసిన బీసీ బిల్లును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకుంటుంది...బీసీ ధర్మ పోరాట దీక్ష కు మద్దతూగా వచ్చిన, మాజీ స్పీకర్ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూనాచారి, వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ గార్లు మాట్లాడుతూ...కామారెడ్డి డిక్లరేషన్ అంటూ, బీసీలకు రిజర్వేషన్లను కల్పిస్తామంటూ, ఎన్నికల ముందు వాగ్దానాలను ఇచ్చి బీసీల ఓట్లను దండుకొని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తూతూ మంత్రంగా కులగణన చేసి, బీసీలను మభ్య పెట్టేందుకు అసెంబ్లీలో బీసీ బిల్లును ప్రవేశపెడితే తాము మద్దతు ఇచ్చామని, అయినప్పటికీ రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్పించి, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు రిజర్వేషన్లను కల్పించాలంటే,అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవ తీర్మానం చేయడం ద్వారా చట్టబద్ధత కలుగదని, . బీసీ రిజర్వేషన్లను కల్పించాల్సిన కేంద్రం అడ్డుకుంటుందని, రిజర్వేషన్లను కల్పిస్తామని చెప్పి ఏ పోరాటం చేయకుండా కాంగ్రెస్ పార్టీ బీసీలను మభ్యపెడుతుందని వారు ధ్వజమెత్తారు. బీసీలంతా ఏకమై ప్రత్యేక తెలంగాణ ఉద్యమ తరహాలో ఏర్పడ్డ జేఏసీ మాదిరిగానే ప్రస్తుతం బీసీ జేఏసీ ఏర్పడిందని, అదే తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ జేఏసీని ముందుకు తీసుకెళుతున్న నాయకులకు తమవంతు పూర్తి సహకారం ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు, బీసీ జేఏసీ నాయకులు కూరపాటి వెంకట్ నారాయణ, డా. కూరపాటి రమేష్, వీరస్వామి, గడ్డం భాస్కర్, దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, దొడ్డేపల్లి రఘుపతి, ఎల్లయ్య, సాయిని నరేందర్, తాడిశెట్టి క్రాంతి కుమార్, వల్లాల జగన్, చాపర్తి కుమార్ గాడ్గే, జాగృతి శ్రీశైలం, డాక్టర్ జగదీష్ ప్రసాద్, ఎర్రజు బిక్షపతి, చోళ్ళోటి కృష్ణమాచారి, గిరిబోయిన రాజయ్య యాదవ్, చంద మల్లయ్య, అరె కటిక సురేష్, వేముల మహేందర్ గౌడ్, కాసగాని అశోక్ గౌడ్, భీమగాని యాదగిరి గౌడ్, గొట్టే మహేందర్, తేల్లా సుగుణ, కిషోర్, చాగంటి రమేష్, మోనిక తదితరులు ఈ దీక్ష లో పాల్గొన్నారు.